



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 22 జూన్ 2025 పేజీలు 15

## యోగాతోనే ...
# ఆరోగ్యవంతమైన సమాజం

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రకృతిని ఆస్వాదిస్తూ ఏలాంటి వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తమ జీవన శైలీలో యోగాను భాగం చేసుకోవల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం డి.ఈ.ఓ.,డి.ఎం.అండ్ హెచ్.ఓ.,ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో బంజారహిల్స్‌లోని కే.బి.ఆర్. జాతీయ పార్కులో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యానికి,మానసిక ప్రశాంతతకు,జీవనశైలీలో సమతుల్యతకు యోగా ఎంతో దోహదపడుతుందని,ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపేందుకు దిన చర్యలో భాగంగా యోగాను భాగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు శిక్షణ ఇస్తుందని,దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఏమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,బల్దియా జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ జి. ముకుందరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,,హైదరాబాద్;సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి. సాయిరాం,జిల్లా అధికారులుఎ,ఆశా వర్కర్లు, వైద్య శాఖ,రెవెన్యూ శాఖ, సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ దేశాలకు తెలంగాణ నినాదాన్ని చాటిన
## మహావ్యక్తి జయశంకర్ సార్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ నినాదాన్ని వినిపించిన మహావ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ఆటో స్టాండ్ వద్ద శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతిన పురస్కరించుకొని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న ప్రధాన శక్తిగా, ఆత్మగా స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ నిలిచారన్నారు. ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం అయ్యిందన్నారు. ఉద్యమానికి దిశ, నిర్దేశం అందించిన నాయకుడు ఆయన తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి, ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో నాటిన మహాత్ముడు అని అన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనను తన జీవిత లక్ష్యంగా చేసుకొని, ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, జాహెద్ షరీఫ్ బాబా, బొల్లు శ్రీనివాస్ రావు, బ్రహ్మం, కొండయ్య, రోణంకి జగన్నాథం, శ్రీనివాస్ యాదవ్, రోశయ్య, కమల్ వాసన్, నూర్‌ఖాన్, రవీందర్‌రెడ్డి, మొయిజ్, ఖదీర్, పార్వతమ్మ, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 9.10 కోట్లతో నూతనంగా చేపడుతున్న మంచినీటి పైప్ లైన్ పనులకు,బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శనివారం పీఏసీ చైర్మన్, శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మొదటగా నల్లగండ్ల హుడా కాలనీ లో గల సాయి గ్రీన్ మెడోస్ లో రూ.24.50 లక్షలతో మంచినీటి పైప్ లైన్ పనులకు, నల్లగండ్ల హుడా కాలనీ లోనీ ఎపిస్టెమో స్కూల్ సర్కిల్ నుండి రామ్‌కీ ఆర్బిట్ గేట్ వరకు రూ.8.50 కోట్లతో బిటి రోడ్డు, రాంకీ కాస్మోస్ నుంచి నవోదయ కాలనీ వరకు రూ.36.00 లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల్లో నిత్యం మమేకమై, బస్తీ వారీగా సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. వీటిలో మంచినీటి పైప్ లైన్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మాణం, పాత పైప్ లైన్లను పునఃనిర్మాణం, పార్కుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు ఉన్నాయి అని ఆయన తెలిపారు.మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.

మిగతా 2లో

# మియాపూర్ మయూరి నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు,శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి రవికుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు,ఇది శరీరం, మనస్సు, ఆత్మను ఏకం చేసే ఒక ప్రాచీన పద్ధతి,యోగా యొక్క అనేక ప్రయోజనాలను స్మరించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన మంచి రోజు యోగా రోజని గరికపాటి గారు తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది %-% శరీరాన్ని బలోపేతం చేస్తుంది, సౌలభ్యాన్ని పెంచుతుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది, మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని తెలియజేస్తూ ,యోగాను కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా, మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీవాసులు, రాఘవేంద్రరావు ,బుచ్చిరెడ్డి ,పట్టాభిరామ్, ప్రభాకర్, ఆకుల లక్ష్మణ్ , జితేందర్ ,గణేష్ ముదిరాజ్, మహేష్ యాదవ్, రాము, శ్రీనివాస్, కృష్ణ, కిషోర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాను సమిష్టి కృషితో అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచామని హైదరాబాద్ జిల్లానుంచి బదిలీపై వెళ్ళిన ఖమ్మం జిల్లా కలెక్టర అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం రాత్రి టూరిజం ప్లాజాలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావించడం జరిగిందన్నారు. పేదలకు రెండు పడకల గదుల ఇల్లు అందించడంలో,వృద్ధులకు న్యాయం,అనాథ పిల్లలకు సర్టిఫికేట్లు అందించడం ఏప్పటికి గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్‌గా తమవంతు బాధ్యతలను పూర్తిస్థాయిలో అందిస్తానని,అనుదీప్ హైదరాబాద్‌లో అందించిన విధంగా సేవలు ఖమ్మం జిల్లాలోకూడా సేవలు అందించి మంచి పేరు,ప్రతిష్టలను సంపాదించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి, పూల బోకేలు అందించి,రెవెన్యూ అధికారులు,జిల్లా అధికారులుఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు జి. ముకుందరెడ్డి,కదిరవన్ పలని,డి.ఆర్.ఓ.వెంకటాచారి,ఆర్డీవోలు పి. సాయిరాం, కె. రామకృష్ణ,,డి విజన్ల ఏ.ఓ.లు శ్రీపాల్ సింగ్,శ్రీదేవితోపాటు జిల్లాకు చెందిన తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు,వివిధ సంక్షేమ శాఖల అధికారులు,జిల్లా విద్యా,వైద్య అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.



# గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి :

సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గచ్చిబౌలి డివిజన్ నీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి,డీఈ విశాలాక్షి, ఏ ఈ రషీద్,హెచ్ఎండిఏ సూపరింటెండింగ్ ఇంజినీర్ అప్పా రావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వినయ్ దత్ ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. నితీష్ రెడ్డి. రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వసంత కుమార్ యాదవ్,,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు హనుమంత్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,వెంకటేశ్వర రావు సుమన్ ,రంగస్వామి, చిన్న ,నర్సింగ్ రావు, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్,నర్సింగ్ రావు,శివ, కృష్ణ, విష్ణు, సాయి, సాయి విగ్నేష్, దివేష్, గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,హెచ్ఎండిఏ అధికారులు ,అభిమానిలు, కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి

## కలెక్టర్ దాసరి హరిచందన




సనత్ నగర్,మేజర్ న్యూస్: విద్యార్థులకు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.పర్యావరణ సంరక్షణ గతివిధి ఆధ్వర్యంలో హరిత్ – ది వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్పీసీ) నిర్వహించను న్నారు.అందుకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం,నీటి సంరక్షణ, వ్యర్థాలను వేరుచేసే అలవాట్లను విద్యార్థి స్థాయిలోనే అలవర్చాలన్నారు.తద్వారా భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు బలమైన పునాదులను వేసినవారు అవుతామన్నారు. ఎన్ఎస్పీసీ పోటీల్లో నగరంలోని అన్ని విద్యా సంస్థలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ జూలై 1 నుంచి అగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.అగస్టు 30న పోటీ పరీక్ష ఫలితాలు వెలువడతాయని పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి పరిశోధన విద్యార్థుల వరకు పాల్గొనవచ్చన్నారు.ఎకోమిత్రం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. సామాన్య పౌరులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేశారు.పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ -సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇస్తారని వెల్లడించారు.

### జలమండలి పీ అండ్ ఏ సీజియంగా బాధ్యతలు స్వీకరించిన సురేష్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ వింగ్ సీజీఎంగా ఎం.సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జీఎం(పి అండ్ ఏ)గా పనిచేస్తున్న ఆయన సీజీఎం(పి అండ్ ఏ)గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఆయన ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డిని ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

### -భారతీయ యోగా సంస్థ జిల్లా అధ్యక్షుడు




అమీర్ పేట,మేజర్ న్యూస్:యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని భారతీయ యోగా సంస్థ జిల్లా అధ్యక్షుడు వర్జ నాయక్ అన్నారు.అభినవ భారతం సొసైటీ అధ్యక్షుడు పి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సనత్ నగర్ డివిజన్ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయన్నారు.అంతేకాకుండా క్రమ శిక్షణ కూడా అలవడుతుందని పేర్కొన్నారు. కాబట్టి దినచర్యలో యోగాను చేర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన యోగా శిక్షకులు నరేంద్ర బంధు మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా తాను యోగా శిక్షణ ఇస్తున్నాని పేర్కొన్నారు.తద్వారా ప్రతిఒక్కరికి ఆరోగ్యకరమైన జీవితం పట్ల అవగాహన కల్పిస్తున్నానని అన్నారు.అందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా శ్రీ మానస డాన్స్ స్కూల్ గురువు కుమారి పి.ప్రణవి, శిష్యులు చేసిన నాట్యం వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి విశిష్ట ఆహ్వానితులుగా జిహెచ్ఎంసీ మాజీ అధికారి శేషగిరి రావు, భూషణ్ కుమార్ రాఠి,చంద్రశేఖర రావు, సాధన జ్యోతి సభ్యులు,బిజెపి సీనియర్ నాయకులు అచన్ సురేశ్, విహెచ్పీ నాయకులు మురారి శెట్టి సత్యనారాయణ గుప్తా,వెల్లాల రామ్మోహన్,సనత్ నగర్ బిజెపి అధ్యక్షుడు నరేశ్,నాయకులు ధర్మేందర్ మిశ్రా,మాధవి,మహిళా మోర్చా నాయకురాలు నందకిశోర్, రెడ్డి,లలన్ సింగ్, బిజెవైఎం నాయకులు జోహార్,సాయికాంత్, డుంబి,సంజయ్,అవసరాల సూర్యనారాయణ మూర్తి కె, సోషల్ మీడియా ఇంచార్జి పొలిమేర సంతోష్ కుమార్ తదితరులున్నారు.

### పేద విద్యార్థులకు సురభి వారధి ఫౌండేషన్ చేయూత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యం లో శనివారం పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అల్వాల్ యాద మ్మ నగర్ బస్తీలో ఉన్న మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో చదువుతున్న 500 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్ను లు, పెన్సిళ్లు, రబ్బర్లు, ఫెవికాల్ ఇతర స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయడంలో సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సేవా కార్యక్రమా నికి దాత,సంగారెడ్డికి చెందిన గందేమల్లి రాజు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారని, ఆయనకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమ నిర్వహణలో స్కూల్ హెడ్ మాస్టర్ లక్ష్మిపతి, కళ్యాణి, రాము, జి. వెంకట్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నా రు.

# ఇంటర్నేషనల్ యోగా డే 2025ను ఘనంగా నిర్వహించిన టీసీఈఐ




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలోనే అతిపెద్ద ప్రాంతీయ ఈవెంటట్స్ అసోసియేషన్ , తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (%TCEI%), తమ అనుబంధ సంస్థ తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (%TEFA%) తో కలిసి, ఇంటర్నేషనల్ యోగా డే 2025 ను మాదాపూర్ లోని హిట్ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించింది. వన్ ఎర్త్ , వన్ హెల్త్ గ్లోబల్ థీమ్‌తో జరిగిన ఈ యోగా డే లో పలు యోగా సేషన్స్, స్ట్రెస్ మేనేజ్ మెంట్, హెల్త్ క్యాంప్ వంటి కార్యక్రమాలను నిర్వహించింది. టీసీఈఐ అధ్యక్షులు బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బూరా, టీఫా అధ్యక్షుడు కుమార్ రాజా, టీసీఈఐ జాయింట్ సెక్రటరీ రామ్ ముప్పన తదితరులతో పాటు 100 మంది కి పైగా టీసీఈఐ సభ్యులు. పాలుపంచుకున్నారు. హిట్ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సహకారంతో జరిగిన .యోగా డేలో ప్రముఖ సర్టిఫైడ్ యోగా ట్రైనర్, ఇష్ట పవర్ యోగా స్టూడియో వ్యవస్థాపకురాలు పరినితా త్రివేది యోగా సెషన్ నిర్వహించగా, ప్రేరణ జైన్, జుంబా డాన్స్ అందరినీ ఉత్సాహపరిచింది. ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని కూడా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరాన హిట్ఎక్స్ బిజినెస్ హెడ్ టి.జి. శ్రీకాంత్ మాట్లాడుతూ, మన ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్నీ కాపాడాలి అన్న .. సందేశం, వన్ ఎర్త్ వన్ హెల్త్ అని, ఇది ఒక సమగ్ర జీవనవిధానం” అని చెప్పారు.టీసీఈఐ జనరల్ సెక్రటరీ రవి బూరా మాట్లాడుతూ, “ప్రతి రోజు కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది, గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగవుతుందని, శరీర శక్తిని పెంచుతుందిలి” అని పేర్కొన్నారు.

# ప్లానెట్ ఫిట్‌నెస్ జిమ్‌లో అంతర్జాతీయ యోగ డే కార్యక్రమాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సీతాఫలమండిలోని ప్లానెట్ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యోగ మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో జిమ్ క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జిమ్ నిర్వాహకులు అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి యోగా అమూల్యమైన సాధనమని పేర్కొన్నారు. యోగ శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్‌లోని క్రీడాకారులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయాల కోసం కృషి చేయాలి : గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని బిఆర్ఎస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, తెలంగాణ ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య లు అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాన్ని ధారపోసిన గొప్ప మహనీయుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ విద్యార్థి దశ నుంచి మరణించే వరకు పరితపించిన మహానేత అని కొనియాడారు. జయశంకర్ సార్ లాంటి మహనీయులు దేశంలో అరుదుగా ఉంటారని, సృష్టి ఉన్నంత వరకు జయశంకర్ సార్‌ను ప్రజలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ఆంజనేయులు, సతీష్, విద్యాసాగర్ రావు, లక్ష్మణ్, అనిల్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# నలందా హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు మెలకువలు నేర్పిన ‘ది ఆర్ట్ ఆఫ్ లివింగ్’ ప్రతినిధులు









వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళ రావునగర్‌లోని నలందా హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యోగా ఆసనాలు, శ్వాసాప్రశ్వాస సంబంధిత ప్రాణాయామాలు విద్యార్థులకు పరిచయం చేస్తూ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ‘ది ఆర్ట్ ఆఫ్ లివింగ్’కు చెందిన యోగా ఇన్‌స్ట్రక్టర్ పోచంపల్లి వందన హాజరై విద్యార్థులతో కలిసి యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ‘నిత్యం యోగా అభ్యాసం ద్వారా మనం శారీరకంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు మానసికంగా ప్రశాంతత పొందవచ్చు, అంతేగాక యోగాతో ఆధ్యాత్మికంగా ఎదగడమూ సాధ్యమవుతుంది’ అని వివరించారు. నలందా విద్యా సంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మంతెన సూర్య నారాయణ కాశ్యప్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా సాధనతో పిల్లల్లో ఏకాగ్రత, ఆరోగ్యం, ధైర్యం పెరుగుతుందని చైర్మన్ శ్రీనివాసరాజా అభిప్రాయపడ్డారు.

## మాదిగ మహామేళాను జయప్రదం చేయండి

### మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జులై 7న ఒంగోలులోని ఈదుముడి లో జరిగే మాదిగ మహామేళాను రెండు తెలుగు రాష్ట్రాలలోని మాదిగలు జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కోరారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, సీనియర్ నాయకులు మంజ మల్ల విజయ్ కుమార్ మాదిగ, జున్ను కనకరాజు మాదిగ, చిట్టి పాక ప్రభాకర్ మాదిగ లతో కలిసి ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడారు. రిజర్వేషన్ వేలాదిమంది మాదిగల పోరాటాలతోనే సాధ్యమైందని అన్నారు. రిజర్వేషన్ అమలకు ముందుకు వచ్చిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి లో ఎమ్మార్పీఎస్ స్థాపించబడిందని గుర్తు చేశారు. స్థాపన అనంతరం 1997లోనే ఉమ్మడి రాష్ట్రంలో మాదిగల రిజర్వేషన్ సాధించినా, తదనంతరం జరిగిన హైకోర్టు తీర్పుతో రద్దయినదని చెప్పారు. మరల రెండు దశాబ్దాల అనంతరం 2024 వరకు జరిగిన పోరాటంతో తమ రిజర్వేషన్ ను సాధించామని తెలిపారు. అనంతరం మహామేళ కరపత్రాన్ని నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా నేత వీరమని, నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ ,లాయర్ మల్లన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విలువల నిర్ధారణకు మార్గదర్శకంగా జాతీయ సదస్సు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ విల్యూయర్స్ (ఐఓవీ) మరియు టూరఫ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన “మార్పు దశలో విలువల నిర్ధారణ” అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగింది, ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ నగర కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు విల్యూయర్లు రుణ నిరాకరణకు దూరంగా ఉండాలని, జిహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డిటిసిపి వంటి అధికార ప్రాదేశిక సంస్థల అనుమతులు ఉన్న ప్రాజెక్టులకు మళ్ళీ తిరిగి అనుమతులపై సందేహాలు లేవు కాబట్టి బ్యాంకులు, విల్యూయర్లు ధైర్యంగా ముందుకు వెళ్లాలని హితవు పలికారు, గౌరవ అతిథిగా పాల్గొన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఈహెచ్‌బియు డీజీఎం ఎన్. రఘు విల్యూయర్లు నైతిక విలువలు, స్వతంత్రత, వృత్తిపరమైన నిబద్ధత కలిగి ఉండాలని సూచించగా, సిఆర్ఇడీఏఐ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన జి. రామిరెడ్డి విల్యూయేషన్ రంగాన్ని గౌరవప్రదంగా నిలుపుకోవాలంటే విల్యూయర్లు విలువలపై రాజీ పడకూడదని స్పష్టంచేశారు, ఈ సదస్సులో ఐఓవీ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు పి. మధు అధ్యక్షతన, కార్యదర్శి కె. చిరంజీవి, సంయుక్త కార్యదర్శి శరత్ చంద్ర శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జి.వి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు, ఐఓవీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్.కె. పటేల్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు, 250 మందికి పైగా వృత్తి నిపుణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విలువల నిర్ధారణ రంగానికి భవిష్యత్ మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ, మారుతున్న ఆర్థిక, నిర్మాణ పరిస్థితుల్లో విల్యూయేషన్ ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ సదస్సు కీలకంగా నిలిచింది.

## యోగా ద్వారా మానసిక ప్రశాంతత ..ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం ఉంటుందని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శిల్పా బృందావనం కాలనీ లో గురూజీ పోతినేని రామ మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ...అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం కూడా అని అన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అలాగే ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు డా. రంగా రావు, నాగేశ్వర్ రావు, ప్రసాద్, వేణు, సుదర్శన్, హనుమ ప్రసాద్, పోతినేని రాజు, శ్రీదేవి, రమాదేవి, కవిత, రాధ, శివగామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యాదాగౌడ్, గోవింద్ చారీ, కే రాంచందర్, భేరి రాంచందర్ యాదవ్, సంగారెడ్డి, సాయన్న, నిరంజన్, పద్మారావు, గోపాల్ యాదవ్, బస్వయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్, యాదగిరి, సుధాకర్, సత్యనారాయణ, నరసింహ, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, మల్లేష్ యాదవ్, నయీమ్, కృష్ణ, నటరాజ్, తుకారామ్, అనిల్, పంచాంక్షరీ యాదవ్, మహిళా నాయకురాళ్లు సౌజన్య, భాగ్యలక్ష్మి, కుమారి, లక్ష్మి, జయ, సుధారాణి, గౌసియా, కళ్యాణి, ముంతాజ్ బేగం, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కంట్రీ క్లబ్స్‌లో యోగా వేడకలు..!

### -కంట్రీ క్లబ్ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి : వై. రాజీవ్ రెడ్డి -కంట్రీ కాండోస్ ఆవిష్కరణ

హైదరాబాద్, జూన్ 2025: బేగంపేటలోని కంట్రీ క్లబ్ హైదరాబాద్ వేదికగా, వన్ ఎర్త్ , వన్ హెల్త్ గ్లోబల్ థీమ్‌తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నాడు నిర్వహించింది. మాజీ మిస్ ఇండియా, అంతర్జాతీయ యోగా ట్రైనర్ సిమ్రాన్ అహుజాతో కలిసి రాజీవ్ రెడ్డి యోగా సెషన్‌ను ప్రారంభించారు. ఇదే వేదికగా కంట్రీక్లబ్ అనుబంధమైన కంట్రీ కాండోస్ ను కూడా కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ %డ% హాలిడేస్ చైర్మన్ వై. రాజీవ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిమ్రాన్ అహుజా కొన్ని యోగా ఆసనాలను ప్రదర్శిస్తూ ప్రత్యక్ష సెషన్‌ను నిర్వహించింది. ముఖ్యంగా హఠ యోగా, ప్రాణాయామాలు, యోగా నిద్ర, సూర్య నమస్కారాలు, చంద్ర నమస్కారాలతో ఔత్సాహికులకు శిక్షణ అందించింది. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.., కంట్రీ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ., ఆరోగ్యకరమైన జీవితం కోసం సంప్రదాయ తత్వశాస్త్రం మూలాలను గౌరవిస్తూ ఆరోగ్యానికి-ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కంట్రీకాండోస్ ను దేశ వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా భారతదేశంలోని కంట్రీ క్లబ్‌లలో వివిధ ఈవెంట్‌లు, సెషన్‌లు నిర్వహిస్తున్నామన్నారు. కంట్రీ క్లబ్ "ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవన విధానమే మాకు ముఖ్యమని ఎప్పటికీ నమ్మకం. ఇప్పుడు కంట్రీ కండోస్ ద్వారా, సంబరాలు, సమాజం, చైతన్యంతో కూడిన జీవన శైలిని కలిపి ఒక వినూత్న జీవన ప్రదేశాన్ని అందిస్తున్నాము" అని ఆయన తెలిపారు. మాజీ మిస్ ఇండియా, ప్రముఖ అంతర్జాతీయ యోగా ట్రైనర్ సిమ్రాన్ తన అభిప్రాయాలను పంచుకుంటూ...ప్రస్తుతం ప్రపంచదేశాలు సైతం భారత్ వైపు చూస్తున్నాయంటే ఇందులో యోగా కూడా ఒక కారణమేనని అన్నారు. యూఎస్ వంటి అగ్రదేశాల్లో యోగా భాగమైందని, అధునాతన ఫిట్నెస్ వ్యాయామాలకు బదులుగా వివిధ దేశాల్లో యోగాను అనుసరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఒక్కో ఆసనం ఒక్కో ఆరోగ్య సంరక్షణకు కేంద్రాలుగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు.




# ఆత్మను ఏకం చేసే అద్భుతమైన సాధనం యోగ : కొల్లి మాధవి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : యోగా అనేది కేవలం వ్యాయామానికి సంబంధించింది కాదు. శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసే అద్భుతమైన సాధనమని కొల్లి మాధవి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాచుపల్లి కౌసల్య కాలనీలో 11వ యోగ దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ బాచుపల్లి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగ గురువు నరసింహ హాజరై యోగ ప్రాముఖ్యతని తెలుపుతూ యోగ సాధన చేయించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన భాజపా రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి మాట్లాడుతూ విశ్వగురు భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో ఐక్య రాజ్య సమితి 2014 లో జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం, దానికి 175 పైగా ప్రపంచ దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం పొందుతామని మానవాళికి యోగ ఒక ఆరోగ్య ప్రదాయని అని తెలిపారు. అందరము దైనందిన జీవితంలో యోగని సాధనగా ఆచరించడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి శాఖ అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ కార్యక్రమనికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కౌసల్య కాలనీ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాని నరసింహ, విజయలక్ష్మి, రేపన్ కాసి, గజ్జల సంతోష్, నారాయణమూర్తి, గోపతి సురేష్, శివప్రసాద్, సుమన్ రావు, విజయ్, ఉదయ్, సునీల్ రెడ్డి, భార్గవి రెడ్డి, హరిత, కృష్ణారెడ్డి, కార్తీక్, ప్రహ్లాద్, ప్రవీణ్, చరణ్, అవినాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మేయర్ శ గద్వాల్ విజయలక్ష్మి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జిహెచ్ఎంసి మేయర్ కార్యాలయంలో పూల బొకేని అందజేసి శాలవా తో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ ప్రియరాజస్వాల్, రమేష్, మహేష్, జే ఆర్ సందీప్, కే శేఖర్, అనూష, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పిజెఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం





చందానగర్,మేజర్ న్యూస్ :చందానగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు. మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.

# శాస్త్రీయ కళారూపాలను ప్రోత్సహించాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 19 : శాస్త్రీయ కళారూపాలను ప్రోత్సహించడం భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో బాసర సరస్వతి అమ్మవారికి సంగీత నృత్య నిరాజనం 2025 పేరిట రవీంద్రభారతిలో నృత్య కళా ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు. నృత్య ప్రదర్శనలో వివిధ ప్రాంతాలకు చెందిన చిన్నారులు పాల్గొని కూచి పూడి, భరతనాట్యం, కథక్ వివిధ కళ రూపాల ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సభాకార్యక్రమానికి ఎంపీ.ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై పలువురు నృత్య గురువులను సత్కరించి, చిన్నారి కళాకారులను అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ప్రము ఖ కవి డాక్టర్ వేమూరి అనంత రామకృ ష్ణశర్మకు జ్ఞాన సరస్వతి అవార్డు, ప్రముఖ గాయని డాక్టర్ వేమూరి మంజులకు సరస్వతి నందీశ్వర అవార్డుతో పాటు 20మంది ఆయా రంగాల ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేసి, ప్రసంగించా రు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శం అన్నారు. అ లాంటి గొప్ప సంస్కృతిలో మనం పుట్టి నందుకు గర్వించాలని పేర్కొన్నారు. చి న్నారుల తల్లిదండ్రులు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలపై ఆసక్తి పెంచాలని సూచించారు. సంస్థ నిర్వా హకులు వీరేశ్ యాదవ్ ఏ కార్యక్రమం చేసిన ఎంతో వినూత్నంగా ఉంటుందని తెలిపారు. ఆయన దశాబ్దాల పాటు కలల్ని, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. సర స్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ సభాధ్యక్షత వహించిన వేదికపై సంస్థ అధ్యక్షులు వీరేష్ యాదవ్, రామ్ దేవ్ తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా హైదరాబాద్ ప్రీమియర్ ప్రాపర్టీ ఎక్స్‌పో "హోమ్‌హంట్ 5.0" ప్రారంభం : మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : నిర్మాణ దారులు, కలలు కనే వారితో ఎక్స్ పో ఏర్పాటు చేయడం పట్ల ఐటీ మంత్రి డీ శ్రీధర్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్ పో కు ముఖ్యఅతిధిగా శ్రీధర్ బాబు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో అత్యంత సాహసోపేతమైన, అత్యంత ప్రజా-కేంద్రీకృత చొరవలలో ఒకటైన ఇందిరమ్మ గృహ పథకాన్ని హైలైట్ చేయడంలో చాలా గర్వపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజాపాలనలో ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 14.16లక్షల ఇళ్లు కట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 కొత్త ఇళ్లు నిర్మించి సంపన్నులకు మాత్రమే కాకుండా ప్రతి కుటుంబానికి సురక్షితమైన, గౌరవప్రదమైన గృహాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ నిర్మాణాలను కూడా తూతూ మంత్రంగా కాకుండా అన్ని కాలాలను తట్టుకొని భవిష్యత్తు తరాల వారు కూడా ఇబ్బందులు పడకుండా ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి తెలంగాణలో రియల్ ఎస్టేట్ క్షీణించిందని సూచించే తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. 2024%-%25లో, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగం 15.4% వృద్ధిని నమోదు చేసిందని, నిర్మాణ రంగం 11.97% వృద్ధి చెంది, మన ఆర్థిక వ్యవస్థకు 80,000 కోట్లకు పైగా దోహదపడిందని ఇది అధికారిక గణాంకాల ద్వారానే తేలిందని వివరించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పయనిస్తుంటే ప్రతిపక్షాలు కావాలని పనిగట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తుండడం శోచనీయమని వెల్లడించారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించడం లేదు ఇది పరిపక్వం చెందుతోందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు. శని, ఆదివారం రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో సద్వినియోగం చేసుకోవాలని నిర్మాణదారులకు, కొనుగోలు దారులకు నిర్వాహకులు తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రెరా సంఖ్య %డ% తెలంగాణ వృద్ధి యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించారు..



## మధురానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ఉత్సాహంగా పాల్గొన్న యోగా అభ్యాసకులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు, గౌరవ అతిథిగా స్వధర్మ యోగి, కపిల మహర్షి రీసెర్చ్ ఫర్ రిసోర్సెస్ వ్యవస్థాపకులు డాక్టర్ సీవీ రావు హాజరయ్యారు. ఈ మేరకు యోగా దే ను పురస్కరించుకొని సంక్షేమ సమితి వారు నిర్వహించిన ఉచిత యోగా శిబిరంలో సుమారు 125 మంది అభ్యాసకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మృతికి 2 రెండు నిమిషాలు మౌనం పాటించారు. డాక్టర్ సీవీ రావు మాట్లాడుతూ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఇటువంటి చక్కటి, ఇంతమంది అభ్యాసకులు గత 11 సంవత్సరాలుగా సాధన కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు నాగేశ్వరరావు, నాయుడు, రాధ రాణి తదితరులు ఎంతో శ్రద్ధగా యోగాను



బోధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేదీప్యరావు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ బతికుండగా ఏ కార్యక్రమానికి ఇక్కడికి వచ్చినా తాను మధురానగర్ కాలనీ కుటుంబ సభ్యుడిని అని చెబుతూ ఉండేవారని గుర్తు చేశారు. కాగా, యోగా సాధనతో మన ఆరోగ్యం, మనస్సును నియంత్రించుకుంటూ మన చుట్టూ ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేసుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో చివరగా అతిథులకు, యోగా గురువులకు సంక్షేమ సమితి తరఫున చిరు సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సమితి కార్యదర్శి, ఉప కార్యదర్శి, కోశాధికారి, ఇతర కార్యవర్గ సభ్యులు, సమితి పూర్వ అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీవాసులు తదితరులు హాజరయ్యారు.

## కాంగారు యూనియన్ సుదీర్ఘ పోరాటాలతోనే ఉద్యోగులకు ప్రమోషన్లు

**- ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ %డ% సేవరేజ్ బోర్డు లో ఐ.ఎన్.టి.యు.సి కాంగారు యూనియన్ సుదీర్ఘ పోరాటాల వల్లే ఉద్యోగులకు ప్రమోషన్లు లభిస్తున్నాయని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్‌ఎండబ్ల్యూడబ్ల్యూ %డ% ఎస్.బి కాంగారు యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి అన్నారు. పెండింగ్ లోఉన్న ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ మొగుళ్ళ రాజి రెడ్డి తోపాటు యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామరాజు, నేతలు ఆర్.సత్య రఘునాథ్, నరేందర్, ప్రసాద్, గణేష్, జంగా రెడ్డి తదితరులు ఖైరతాబాద్ లోని హెచ్‌ఎండబ్ల్యూడబ్ల్యూ %డ% ఎస్.బి ప్రధాన కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్, వినోద్ భార్గవ ను కలిసి వినతి పత్రం అందజేశారు. టెక్నీషియన్ గ్రేడ్ -2 ( ఎలక్ట్రికల్ బ్రాంచ్ ), టి. జి.-2 నుంచి జె. టి. ఓ ప్రమోషన్ లు పొంది, ఖాళీఐన (17) టి. జి.-2 సివిల్ బ్రాంచ్ పోస్టులు కూడా, అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించాలని, సేవరేజ్ బ్రాంచిలో 30/40 సంవత్సరాలనుండి ప్రమోషన్ లేక రిటైర్మెంట్ అవుతున్నటివంటి ఉద్యోగులకు రిటైర్మెంట్ ముందు ప్రమోషన్ కల్పించాలని కోరారు. వచ్చే వారంలో ప్రమోషన్ ఆర్డర్స్ రిలీజ్



చేస్తానని చీఫ్ జనరల్ మేనేజర్, వినోద్ భార్గవ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మొగుళ్ళ రాజి రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలు నుండి పెండింగ్లో ఉన్న (7) క్యూ. ఏ. టి పోస్టులు, ప్రభుత్వం తో చర్చించి,అప్గ్రేడ్ చేయించి 20 రోజుల క్రితం రిటైర్మెంట్ ఐన క్యూ. ఏ. టి. వింగ్ ఉద్యోగి వెంకట సుబ్బయ్య జె. టి. ఓ కి ఏ. టి. ఓ ( క్యూ. ఏ. టి ) గా రిటైర్మెంట్ రోజున ప్రమోషన్ ఆర్డర్స్ ఇప్పించడం కాంగారు యూనియన్ ఘనత అని అయన అన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్ లోఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి కు మొగుళ్ల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈశ్వరబాయి నగర్‌లో కీర్తి హర్షకిరణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ ఈశ్వరబాయి లో మేకల కీర్తి హర్షకిరణ్ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో మహిళలతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ, ఆయేషా బేగం, మౌనిక, చందన, సుప్రియ, నర్గిస్ ఫతిమా, సమీనా, ప్రాచీ, తెహ్సీమ్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరం లాంటిదని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు.లింగోజిగూడ డివిజన్ సాయి నగర్ కాలనీ కి చెందిన మల్లేష్ గారు బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో బాధపడుతు హాస్పిటల్ తో చికిత్స చేపించుకున్నాడు. చికిత్స అనంతరం స్థానిక కార్పొరేటర్ ధర్పల్లిని ఆశ్రయించారు . సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి 60,000 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంజూరు అయినా చెక్కు ని వారి కుటుంబ సభ్యులకు శనివారం వార్డ్ కార్యాలయంలో అందించారు.కార్యక్రమంలో పలుసం శ్రీధర్ గౌడ్,కందికంటి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి,ఉపేందర్ గౌడ్, నరేష్, చందు పాల్గొన్నారు.

### యోగా ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుంది.. ప్రసాద్ గురూజీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శరీరం, మనస్సు, ఆత్మలను కలిపేందుకు యోగానే మార్గం అని యోగ గురువు ఆర్.ఆర్ ప్రసాద్ గురూజీ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని కెపిహెచ్బిలో అందరికీ ఆరోగ్యం యోగ స్టుడియో ఆధ్వర్యంలో ప్రసాద్ గురూజీ వారి టీచర్స్ తో పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురూజీ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది అని అన్నారు. ఒత్తిడిని అధిగమించవచ్చు, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ఆసనాలు ధ్యానం మెడిటేషన్ తో పాటు ప్రాణాయామాలు నేర్పించడం జరిగిందన్నారు. యోగా అనేది జీవితంలో అందరూ ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగ సర్వరోగ నివారిణి అని ఆరోగ్య సంజీవని అని యోగ సాధన ఇటువంటి రోగాన్ని నయం చేయగలిగే శక్తి ఉందని పేర్కొన్నారు. అనంతరం అమృత ఆహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యోగ టీచర్ ఈశ్వరి, ఎసిపి ప్రదీప్ కుమార్ రెడ్డి, సాయి బాబు, హాసిని, రిషిక, అక్షయ లు పాల్గొన్నారు.

## యోగాతో ఆకట్టుకున్న రెసోనెన్స్ విద్యార్థులు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రెసోనెన్స్ పటాన్‌చెరు గురుకుల క్యాంపస్‌లో ఇషా ఫౌండేషన్ మార్గదర్శనంలో యోగా కార్యక్రమం జరిగింది. యోగా శిక్షకులు హర్షప్రియ, సంకేత్ దాత్త, రవిచంద్ర ఆసనాలు, శ్వాస ప్రక్రియల ద్వారా విద్యార్థులకు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే మార్గదర్శనం చేశారు. ప్రిన్సిపాల్ బీ వీరేందర్ యోగా ఏకాగ్రత, భావోద్వేగ స్థిరత్వాన్ని అందిస్తుందని, ఫణి మోహన్ దీనిని పిల్లలు ఆచరించడం హర్షణీయమని అన్నారు. 1500 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం రెసోనెన్స్ యొక్క విద్య, ఆరోగ్య సమతుల్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది.

### చిత్రపురి పబ్లిక్ స్కూల్‌లో యోగ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిత్రపురి పబ్లిక్ స్కూల్లో యోగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం యోగాసనాలు ప్రదర్శించారు. ఆరోగ్యరీత్యా ఏ వ్యాయామం చేసినా దానికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. ఈ యోగా 5000 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని ఈ యోగా వలన మానసిక శారీరక దృఢత్వంతో పాటు రోగనిరోధక శక్తి మెరుగు పడుతుందని ప్రిన్సిపల్ బిందు రెడ్డి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో చిత్రపురి కాలనీ సొసైటీ మెంబర్స్ ప్రిన్సిపల్ బిందు రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జాగృతిచే ఘనంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రధానం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న జాగృతి అభ్యుదయ సంఘం, వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వనస్థలిపురం ఎసిపి పల్లె కాశిరెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అతిధులుగా హాజరు కాగా, సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగళి సాంబశివరావు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. యోగా మాస్టర్ రాకేష్ యోగాసనాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ప్రభుత్వ హోమియో వైద్యులు డా. రాధ, ఫార్మాసిస్ట్ రమేష్, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, సచివాలయనగర్ కాలనీ పెద్దలు చంద్రశేఖర్‌రెడ్డి, కూర్మారావు, గోపాల్‌రెడ్డి, కమిటి సభ్యులు గోపాల్ దాస ర ఆము, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, శాంతినికేతన్ విధ్యార్ధులు పాల్గొన్నారు. యోగా డే సందర్భంగా వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విధ్యార్ధులకు అతిధుల మీదుగా డాక్టర్ రాధ బహుమతులు అందజేశారు. కోర్టు ప్రాంగణం లో ః యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ హయత్‌నగర్ 14వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో వివిధ యోగాసనాలు, సూర్యన మస్కారాలు, ప్రాణాయమ ప్రక్రియలు నేర్పించారు. ఈ సందర్భంగా కోర్టు ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి గోపిక నాగ శ్రావ్య మాట్లాడుతూ ప్రతి రోజు ఒక్క గంట శారీరక శ్రమ ద్వారా ఆరోగ్యాన్ని పొదవచ్చన్నారు. ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడులను జయించవచ్చన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గోపాల్ దాస్ రాము, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోడెపు ప్రభాకర్, బండి నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక, శారీరక ప్రశాంతత

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ రాజీవ్‌గాంధీ పార్క్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ జూన్ 21 ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం జరుపుకుంటున్నప్పటికి భారత దేశంలో యోగాకు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా విశిష్టమైన స్తానాన్ని కల్పించారని,యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవడం కోసమే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ యోగా గురువు వెంకట్‌రావు, అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జనరల్‌సెక్రటరీ యంకె గౌడ్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, దుర్గాసాయినగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, దామోదర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఓంరెడ్డి, శ్రీశైలం, సుదర్శన్‌రెడ్డి, శ్రీరాములు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శివశంకర్, చందు, శ్రీధర్‌రావు, శ్రీనివాస్‌శర్మ, మధుసూదన్‌రెడ్డి, సురేష్‌కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరినికల్సి బోకే అందజేసిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యానారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,కార్యదర్శి ఆర్. మహేందర్,కార్యవర్గ సభ్యులు నర్సింగ్‌ల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి పూల బోకే అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాకు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులు నిరంతరం వారికి అప్పగించిన విధులను ఎంతో శ్రద్ధతో చక్కగా నిర్వహిస్తున్నారని,జిల్లాకు చెందిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తిగా తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిగారు పదవీ బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల్లో నాల్గవ తరగతి ఉద్యోగులు తమవంతు కృషి చేస్తారన్నారు.

# ఇందిరా పార్కులో యోగా డే




ముషీరాబాద నియోజకవర్గం పరిదిలోని ఇందిరాపార్కు ప్రాంగణంలో భారతీయ యోగా సంస్థాన్ గురు సరోజిన రామారావు ఆధ్వర్యంలో యోగాడే నిర్వహించారు. కార్యక్రమంలో హిప్నోపద్మాకమలాకర్,శ్రీలత,డా.గీత ,అడ్వకేట్ రాజేంద్రకుమార్–ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# యోగా



అంతర్జాతీయ యోగాదినోత్సవాలు గాంధీనగర్ డివిజన్‌లోని పీపుల్స్ పార్క్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని,బీజేపీ నేత వినయ్‌కుమార్ పాల్గొన్నారు. –ముషీరాబాద్ ,మేజర్‌న్యూస్

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగా నిత్య జీవితంలో భాగం కావాలి

## యోగాతోనే మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు

## స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యోగా కేవలం వ్యాయామం కాదు, ఒక జీవన విధానం అని, ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు ను యోగా మనకు అందిస్తుందని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తెలిపారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని, యోగా తో శారీరక, మానసిక, ఆద్యాత్మిక ,ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవడం కోసమే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. జూన్ 21 యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో సంజయ్‌కుమార్ పాల్గొని యోగాసనాలు చేశారు. భారత దేశంలో యోగాకు విశిష్టమైన స్థానం ఉందని, అలాంటి ఉత్తమమైన యోగాను నేడు ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ తెలిపారు.

## యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో అవినాష్ కాలేజీలో ప్రసంగించిన టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర



కళాశాలల్లో డ్రగ్స్‌ను నివారించేందుకుగాను విద్యార్థుల్లో తగిన అవగాహన కల్పించేందుకు నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర ప్రత్యేకంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో యాంటీ డ్రగ్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈసందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ హెచ్–ఎన్.ఈ.డబ్ల్యుద్వారా నిరంతరం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు,కళాశాల యాజమాన్యం,లెక్చరర్లు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెంట్రల్ జోన్‌లోని గాంధీనగర్ పి.ఎస్. పరిధిలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించిన డి.సి.పి కె. శిల్పవల్లి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సెంట్రల్ జోన్‌లోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్త్ జోన్ డి.సి.పి. పి. కె.శిల్పవల్లీ ప్రత్యేకంగా జోన్ అదనపు డి.సి.పి.బి. ఆనంద్,ఏ.సి.పి. ఎ. యాదగిరితోకల్సి కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.నగర్,బన్సీలాల్‌పేట్, ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా, ఈ తనిఖీలో 250 ఇళ్ళను తనిఖీ చేయడం జరిగిందని,ఈ సదరగా 32 బీర్ బాటిళ్లు,150 గుట్కా ప్యాకెట్లు,80 ద్విచక్రవాహనాలు,ఒకటి త్రీ వీలర్,ముగ్గురు రౌడీలనుకూడ తనిఖీ చేయడం జరిగిందని డి.సి.పి.తెలిపారు. ఈ సర్చ్ కార్యక్రమంలో 200 మంది పోలీసు బలగాలను రంగంలోకి దింపి. తనిఖీలను ముమ్మరంగా నిర్వహించామని ,సంఘ వ్యతిరేక శక్తులను,అసాంఘిక శక్తులమీద గట్టి నిఘా ఉంచడమేగాక, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహారిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎన్. బోస్ కిరణ్‌తోపాటు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ యోగాభ్యాస కార్యక్రమం



జూబ్లీహిల్స్ , మేజర్ న్యూస్: ఏటా 21 జూన్ నాడు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకొంటున్న వేళ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్సిస్టిట్యూట్ వారి ప్రత్యామ్నాయ వైద్య విభాగమైన యాడ్ లైఫ్ వారు ప్రత్యేక యోగాభ్యాస కార్యక్రమాన్ని నేటి ఉదయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్టు బోర్డు సభ్యులు జెయస్ ఆర్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ యోగాబ్యాస కార్యక్రమం యాడ్ లైఫ్ కు చెందిన డా. ఉదయ్ కుమార్, సీనియర్ కన్సల్టెంట్, నేచురోపతి వారి పర్యవేక్షణలో యోగా విభాగం కు చెందిన యోగాచార్య శివ ప్రసాద్ ద్వారా ప్రదర్శించబడిన యోగాసనాలను కార్యక్రమంలో పాల్గొన్న వారు అభ్యాసం చేశారు. గంట సేపు సాగిన కార్యక్రమంలో సూర్య నమస్కారంతో పాటూ పలు రకములైన యోగసనాలను యోగాచార్యులు వివరిస్తూ కార్యక్రమానిక హాజరైన వారి చేత చేయించారు. ఈ సందర్భంగా డా ఉదయ్ కుమార్ చేస్తున్న ప్రతి యోగాసనం విశిష్టతను వివరిస్తూ వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జె యస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత విలువైన బహుమతులలో యోగా ఒక్కటని పేర్కొన్నారు. యోగా కేవలం శారీరక వ్యాయామాలకు సంబంధించిన అంశం కాదని అంటూ యోగా మన శరీరంలోని అవయవాలను శారీరకంగా, మానసికంగా ప్రకృతితో కలిపి సమగ్రమైన జీవనాన్ని ప్రసాదించే శాస్త్రబద్ధమైన ప్రక్రియ అని అన్నారు. నేటి ఆధునిక జీవన శైలి కారణంగా ఏర్పడే ప్రమాదాల నివారణకు అందరూ తమ దైనిందిన కార్యక్రమంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఈఓ డా. కె కృష్ణయ్య మాట్లాడుతూ నేటి అత్యంత వేగవంతమైన ఆదునిక జీవన శైలి కారణంగా ఏర్పడుతున్న హైపర్ టెన్షన్, డయాబెటీస్, క్యాన్సర్ లాంటి వ్యాధులు నానాటికీ ప్రబలుతున్నాయని అన్నారు. దీంతో పాటూ ఈ పరుగు కారణంగా ధనవంతులైన వారికి కూడా మానసిక ప్రశాంతత ఉండక మరో రకమైన ఆరోగ్యసమస్యలతో భాదపడుతున్నారని చెప్పారు. ఇలాంటి వాటిని దూరంగా ఉంచి మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి మరియు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలలో డా. కల్పనా రఘునాథ్, డా. సుమతి, డా. ఉదయ్ కుమార్, యోగాచార్య శివప్రసాద్, యోగా విభాగం, యాడ్ లైఫ్, ప్రత్యామ్నాయ వైద్య విభాగం, పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, రోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# న్యాయం మరింత చేరువ చేయడమే మా లక్ష్యం సోమి రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్: కోకాపేటలో సోమి రెడ్డి లా గ్రూప్ కొత్త కార్యాలయం ప్రారంభించారు. అమెరికా లోని భారత విద్యార్థుల ఇబ్బందులు, ఆటంకాలపైన చట్ట పరమైన పోరాటం గురించి కార్యక్రమం లో వివరించారు ముఖ్య అతిథులు గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఏఐసిసి జనరల్ సెక్రటరీ బోధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆఫ్ తెలంగాణ ప్లానింగ్ బోర్డు జి చిన్నా రెడ్డి, టీపిసిసి సీనియర్ లీడర్ పొట్టిగారి నరసింహ రెడ్డి, అడ్వకేట్ జనరల్ తెలంగాణ స్టేట్ ఏ సుదర్శన్ రెడ్డి, ఐపిఎస్ ఎస్పీ ఇంటిలిజెన్స్ ముత్యం రెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో న్యాయ సేవలను మరింత సులభ తరం చేసే ప్రయత్నం చేస్తున్నామని సోమి రెడ్డి లా గ్రూప్ వ్యవస్థాపకులు సోమిరెడ్డి సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. కోకాపేటలో శుక్రవారం నాడు తమ లా గ్రూప్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తరువాత భారతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య లను సైతం తమ లా కంపెనీ పరిష్కరించిందని ఆయన చెప్పారు. అనేక దేశాల విద్యార్థుల ను వారి వారి దేశాలకు బలవంతంగా పంపించి వేస్తున్న డోనాల్డ్ ట్రంప్ అన్యాయపు తీరును అమెరికా ఫెడరల్ కోర్టులో సవాల్ చేసి అనుకూల తీర్పు వచ్చేలా తమలా కంపెనీ పని చేసిందని చెప్పారు. తమ న్యాయ పోరాట ఫలితంగా తరువాతి కాలంలో ఒక్క భారతీయ విద్యార్థి ని కూడా వెనక్కి పంపించ లేక పోయారని ఆయన తెలిపారు. ఇది తమ లా కంపెనీ సాధించిన మంచి విజయాల్లో ఒకటి అని ఆయన చెప్పారు. కక్షిదారులకు సులభ తరమైన న్యాయ సేవలు అందించే లక్ష్యంతో కోకా పేటలో తమ కార్యాలయం లో పరిష్కారాలు




చేస్తాము అని అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ కార్యాలయం కార్పొరేట్, రియల్ ఎస్టేట్, కుటుంబ వివాదాలు, సివిల్, క్రిమినల్ వివాదాలకు సంబందించిన సేవల ను అందిస్తున్నాం అన్నారు. పూర్తి వృత్తి పరమైన విలువలు సూత్రాలను పాటిస్తూ సేవలను అందించే విధంగా కార్యాలయాన్ని రూపొందించామని సోమిరెడ్డి సంతోష్ రెడ్డి, ఎల్లారెడ్డిగారి విజయ్ తెలిపారు. కక్షిదారుల గోప్యతను కాపాడుతూ న్యాయ సేవలను నిజాయితీగా అందించే ప్రయత్నాలను చేస్తామని చెప్పారు. హైదరాబాద్ లో ఇప్పటి వరకు ఇలాంటి ఆధునిక న్యాయ కార్యాలయం లేదని, ఆ లోటును పూడ్చిన ఘనత తమదేనని ఆయన ప్రకటించారు. అన్ని రకాల న్యాయ వివాదాలను స్వీకరించి కక్షిదారులకు న్యాయ సేవలను అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన న్యాయ వాదుల కార్యాలయం హైదరాబాద్ లో ఏర్పడడం శుభ పరిణామని పేర్కొన్నారు.

## జీవితమంతా తెలంగాణ కోసమే బతికిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆచార్య జయశంకర్ సార్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం అని - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల, ఆసమానతల సమాఖ్య రాష్టం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు అని అన్నారు. ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార... సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. మా వనరులు మాకున్నాయి. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగ, సంగీత దినోత్సవ వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలలో యోగా, సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకులు భవాని శంకర్ శ్రీమతి శిరీష శంకర్ గారు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని యోగ చేయడం,సంగీతం వినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గారు పిల్లల్ని ఉద్దేశించి ప్రతిరోజు యోగ చేయాలని దానివల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఏకాగ్రత పెరుగుతుందని ,ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.

## 13 చోరీకి గురైన బైకులు స్వాధీనం - బంజారాహిల్స్ పోలీసుల విజయం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ఇద్దరు బైక్ దొంగలను, ఒక స్టోలెన్ వెహికల్ రిసీవర్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 13 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ముద్దాయిలను గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టుబడ్డ నిందితులు కృష్ణా నగర్ లో నివాసం ఉంటూ సినిమా షూటింగ్‌లలో కూలీలుగా పనిచేస్తున్న నిమ్మతి శ్రీకాంత్ (32), ఉప్పల్ కి చెందిన ఈ. నవీన్ (22) .వీరిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 13 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బైకులు క్రింది పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల్లో చోరీకి గురయ్యాయి . బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ 1 కేసు తో పాటు ,బేగంపేట లో %-% 3 కేసులు , గోపాలపురం లో %-% 1 కేసు,బోరబండ లో %-% 1 కేసు, మెద్చల్ లో %-% 1 కేసు ,పేట్ బషీర్బాగ్ లో%-% 1 కేసుతదుపరి దర్యాప్తులో షేక్ కలీమ్ అనే వ్యక్తి దొంగ బైకులను కొనుగోలు చేసినట్లు గుర్తించబడింది. అతడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు నిమ్మతి శ్రీకాంత్ గతంలోనూ పలుచోట్ల బైక్ చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఈతనిపై కూడా నాలుగు పాత కేసులు నమోదైనట్లు తేలిపారూ.బంజారాహిల్స్ పోలీసులు సమన్వయంతో, వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల పలు కేసుల పరిష్కారంతో పాటు విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకోగలిగినట్లు ఏసిపి సామల వేంకట రెడ్డి తెలిపారు.

## బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్ జాతీయ యోగ కార్యక్రమాలు



సీతాఫలవండి , మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు పి. సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో యోగా గురువు పారిజాతం శిక్షణలో శనివారం రోజున బౌద్ధనగర్ మెయిన్ రోడ్డు పాత అన్నపూర్ణ మెస్ వద్ద యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బై బ్యాక్ పేరుతో రూ. 500 కోట్లు మోసం

## మాదాపూర్‌లో భారీ రియల్ ఎస్టేట్ స్కాం




మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టి తక్కువ కాలంలో రెట్టింపు సంపాదించాలనే ఆశ చాలామందికి ఉంటుంది. రియల్ ఎస్టేట్ బూమ్ పుణ్యమా అని అలా కోట్లకు కోట్లు సంపాదించినోళ్లు కూడా చాలామంది ఉన్నారు. జనాల్లో ఉన్న ఈ వీక్ నెస్ ని కాష్ చేసుకుంటున్నాయి ఫ్రాడ్ కంపెనీలు. తక్కువ కాలంలో అధిక లాభాలంటూ ఆశ చూపి జనాలు సొమ్ము దోచుకుంటున్నారు కేటుగాళ్లు. ఇప్పుడు హైదరాబాద్ లోని మాదాపూర్ లో మరో భారీ రియల్ ఎస్టేట్ స్కాం బయటపడింది. బై బ్యాక్ పాలసీ పేరుతో.. తక్కువ కాలంలో అధిక లాభాలంటూ ఆశ చూపి సుమారు రూ. 500 కోట్లు కొల్లగొట్టింది ఓ రియల్ ఎస్టేట్ ఇన్ఫ్రా కంపెనీ. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.ఏవీ ఇన్ఫ్రా కాన్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ ఈ భారీ మోసానికి పాల్పడింది.. బై బ్యాక్ స్కీం పేరుతో భారీగా వసూళ్లు రాబట్టింది కంపెనీ. తమ సంస్థలో పెట్టుబడులు పెట్టినవారికి డబుల్ అమౌంట్ ఇస్తామని, అమౌంట్ ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెప్పి హామీ ఇచ్చింది కంపెనీ.ఇంకేముంది.. వస్తే రెట్టింపు లాభం, లేకపోతే ల్యాండ్ ఎలాగో మిగులుతుంది కదా ఆశపడ్డ జనం ఎగబడి పెట్టుబడి పెట్టారు. సుమారు 500 మంది దాకా పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు తెలుస్తోంది. ఒక వృద్ధుడు ఏకంగా రూ. 84 లక్షలు పెట్టుబడినట్లు తెలుస్తోంది.నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా లాంటి ప్రాంతాల్లో వెంచర్లు అంటూ నమ్మించారని.. 18 నెలలకు 50 శాతం అదనంగా ఇస్తామని తమను నిలువునా ముంచేశారని వాపోతున్నారు బాధితులు. తీరా అడిగితే 18 నెలల తర్వాత ఇంకో ప్రాజెక్ట్ ఉంది అక్కడ ఇస్తాను అంటూ కంపెనీ చైర్మన్ మాట దాటవేస్తున్నాడని... బ్లాంక్ చెక్ లు ఇస్తూ తప్పించుకు తిరుగుతున్నాడని అంటున్నారు. బాధితులు.మోసపోయామని గ్రహించిన బాధితులు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించారు. తీరా అడిగితే 18 నెలల తర్వాత ఇంకో ప్రాజెక్ట్ ఉంది అక్కడ ఇస్తాను అంటూ దాటవేసే ప్రయత్నం చేశాడు చైర్మన్ విజయ్. గట్టిగ అడిగితే.. బ్లాంక్ చెక్కులు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నాడు. దుర్గం చెరువు దగ్గర ఏవీ ఇన్ఫ్రా కార్యాలయం కేంద్రంగా దందా ప్రారంభించాడు. సుమారుగా రూ. 500 మందికి వరకు బాధితులు ఉన్నారు.. రూ.500 కోట్ల వరకు మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. రాజు అనే వృద్ధుడు ఏకంగా రూ.84 లక్షల పెట్టుబడి పెట్టాడు.. ప్రస్తుతం విజయ్ పై మాదాపూర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళళపై ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యన్ని ఇస్తుందని,ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.అనంతరం ఎం.సి.హెచ్. కిట్లు,ఇమ్యూనైజేషన్ ఆరోగ్య మహిళా,కుటుంబ నియంత్రణ,బస్తీ దవాఖానాల పనితీరు,సీజనుల వ్యాధులు తదితర అంశాలపై డి.ఎం.అండ్ హెచ్.ఓ.తోకల్సి సమీక్షించారు. ఈ సమావేశంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, ఇజల్లా క్షయ నివారణ అధికారి డా. చల్లాదేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డా. జయమాలిని,డా. సరస్వతి, డి.ఐ.ఓ. డా.పి. శ్రీధరఆరోగ్యశ్రీ ఎడిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ డా. సాయి నారాయణగౌడ్,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి సహాయ నిధి పొందడం ద్వారా ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్య భారం తగ్గుతుందని టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధు యాష్కి నింప్రదించగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించారు. సదరు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వనస్థలిపురంలోని పార్టీ శనివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతో మంది సిఎం రిలీఫ్ ఫండ్‌పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, బుద్ద సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు భీమిడి రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్ బోధ్రి స్కూల్ ఆవరణంలో శనివారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇస్కాన్ సభ్యులు కృష్ణస్వామి, గౌరవ అతిథిగా ప్రముఖ యోగాశిక్షకులు, స్వర భారతి వ్యవస్థాపకులు శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణస్వామి మాట్లాడుతూ యోగాభ్యాసం అంటే శారీరక దారుఢ్యం మాత్రమేకాదు, మానసికంగా దృఢంగా ఉండటం అని చెప్పారు. ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భవిష్య భారతదేశం అని, విద్యార్థులందరూ చిన్నతనం నుండి యోగా ప్రాక్టీస్ చేయాలన్నారు. యోగా చేస్తే వైద్యునితో అవసరంలేని మంచి ఆరోగ్యం, చేసే పనిమీద ఏకాగ్రత, సానుకూల ఆలోచనలు కలుగుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ ఎప్పటినుండో విద్యార్థుల చేత యోగాను ప్రాక్టీస్ చేయిస్తున్నామన్నారు. కర్యులంలో యోగాకి సమయం కేటాయిస్తున్నామన్నారు. వైస్ ప్రిన్సిపల్ పద్మజ మాట్లాడుతూ యోగా వలన విద్యార్థులకు వారిపై వారికి నమ్మకం, శక్తి, ఏకాగ్రత కలుగుతాయని, తద్వారా విద్యలో రాణిస్తారని తెలిపారు. అనంతర విద్యార్థులు వివిధ యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీపీకి చిన్నారి గౌరవ వందనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: నేరేడ్మెట్ లోని సిపి ఆఫీస్ కి ఇటీవల వికాస్ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న హృతిక తన తండ్రితో వచ్చింది. ఆమెను చూసిన సిపి సుధీర్ బాబు దగ్గరకు తీసుకుని పెద్దయ్యాక ఏమవుతావు తల్లి అంటూ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారి వెంటనే ఐపీఎస్ అవుతానని చెప్పడంలో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కంగ్రాట్స్ అని చెప్పారు. వెంటనే నా చిన్నారెడ్డి ఐపీఎస్ డ్రెస్ కుట్టిస్తానని మాట ఇచ్చి టైలర్ ని ఇంటికి పంపించి డ్రెస్ పుట్టించి ఇచ్చారు. దీంతో శనివారం ఆ డ్రెస్ వేసుకొని చిన్నారి సిపి ఆఫీస్ కి వచ్చింది. సిపిని కలిసి గౌరవ వందనం చేసింది. వెంటనే సిపి సంతోషం వ్యక్తం చేస్తూ ఐపీఎస్ అయి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు.

## ప్రపంచ వైద్య శాస్త్రం కన్న భారత దేశ యోగా గొప్పది

### యోగా చేద్దాం - ఆరోగ్యవంతులుగా నిలుద్దాం

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి నియోజకవర్గంలోని పలు పార్కుల్లో జరిగిన యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న బ్యాంబు ట్రీ పార్కులో జరిగిన వేడుకల్లో పాల్గొని పలు యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ, మానసిక, శారీరక పటిష్టత యోగాతోనే సాధ్యం అన్నారు. మనకున్న సమయంలో ప్రతి రోజు కొంత సమయం యోగా కెటాయించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని కోరారు. చిన్న, పెద్ద, ప్రతి ఒక్కరు పలు యోగాసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ, ఏకాగ్రత పెరిగి ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని తెలిపారు, ప్రపంచ వైద్య శాస్త్రం కన్నా భారత దేశ యోగా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్, పతంజలి యోగా సాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగం శివశంకర్, యోగా గురువు శ్రీనివాస్, యాదయ్య, డాక్టర్ శూలపాణి, డాక్టర్ హిమబిందు, శ్రీశైలం యాదవ్, వరప్రసాద్, భాస్కర్, తిలక్‌రావు, రాకేష్, శ్రీధర్, రవి, మిట్టా రామ్మోహన్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా తగిన కార్యచరణను రూపొందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి .జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో విద్యా శాఖ పనితీరుపై డి.ఈ.ఓ. ,విద్యా శాఖ అధికారులతో విద్యా శాఖలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి వాటి పురోగతి గురించి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి, ఏ.డి. శ్రీనివాస్‌రెడ్డి,,సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లుతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా టెక్స్ బుక్స్,నోట్ బుక్స్,వర్క్ బుక్స్ ,యూనిఫామ్స్ కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందాయా లేదా అన్నది ఆన్‌లైన్‌లో కచ్చితంగా ఏలువంటి తేడా లేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంను మెమో ప్రకారం సమయానికి అందించాలని ఆమె సూచించారు.

# అపెక్స్ కిడ్నీ కేర్ వారిచే పేషెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇబ్రాహింపట్నం గవర్నమెంట్ ఆసుపత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ ఆధ్వర్యంలో పెషెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుత రోజులలో కిడ్రీ రోగులు అధిక సంఖ్యలో డయాలసిస్ మీదకి వస్తున్నారని దానికి కారణమైన ముఖ్యాంశాలను అపెక్స్ కిడ్ని కేర్ డయాలసిస్ ఇన్ చార్జ్ జి.నరేందర్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితుల అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసి కిడ్నీ సమస్యల గురించి వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఆర్.ఎఫ్.టి చేయించడం ద్వారా మన కిడ్నీ పని తీరు ఏ విధంగా ఉంటుందో తెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రాహింపట్నం ఆసుపత్రి అపెక్స్ కిడ్నీ కేర్ డయాలసిస్ పెషెంట్స్ అందరు వచ్చి విజయవంతం చేశారు. ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రాజు వచ్చి పెషెంట్లకి తన ముఖ్యమైన సందేశం అందించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని కలిసి బొకే అందజేసిన టిఎన్‌జిఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శనివారం టి.ఎన్.జి.ఓ .హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్‌ల ప్రతినిధి బృందం ప్రత్యేకంగా నూతన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి గారును,ఆమె ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగాకల్పి మొక్కతో కూడిన కుండీ,పుస్తకాలు,పెన్ను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ ప్రతినిధి బృందం నేతలు ప్రత్యేకంగా యూనియన్ తరపున చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రక్తదానం,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు,ఉద్యోగులకోసం క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడమేగాక,రాష్ట్ర అభివృద్ధికి తమ యూనియన్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కల్సిన వారిలో యూనియన్ నేతలు సుజాత, గీత,ఖాలీద్, ముఖీమ్ ఖురేషిలు ఉన్నారు.

## కృత్రిమ మేధస్సు భాగస్వామ్యంపై యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ లో భారతదేశంలోనే అతిపెద్ద "అంతర్జాతీయ వైద్య విజ్ఞాన సదస్సు

మాదాపూర్,మేజర్ న్యూస్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తోంది, ఇది రోగ నిర్ధారణ, చికిత్స రోగుల సంరక్షణలో అనేక విధాలుగా సహాయపడుతుంది. కృత్రిమ మేధ ఏఐ -ఆధారిత సాంకేతికతలు రోగి వైద్య నివేదికలను విశ్లేషించడంలో, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో మందులను అభివృద్ధి చేయడంలో వైద్యులకు ఎంతగానో సహాయపడు తున్నాయి."విప్లవాత్మక ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భాగస్వామ్యం" అనే అంశంపై దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమావేశాన్ని మాదాపూర్ డివిజన్ పరిధిలోని యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు, వైద్య పరిశోధకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఏఐ సాంకేతిక నిపుణులు సహా 1000 మందికి పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ %డ% పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ,ఎమ్మెల్యే గంధ్ర సత్యనారాయణ రావు,యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్,ఎమ్మెల్యే గోరుకంటి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మాట్లాడుతూ.. సాంకేతికతతో కూడిన రోగి సంరక్షణ, భవిష్యత్తు ఆరోగ్య వ్యవస్థను నిర్మించుకోవడానికి ఇలాంటి వేదికలు ఎంతో కీలకం అని మంత్రి వ్యాఖ్యానించారు. ఇలాంటి వేదికల వల్ల ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్(%ూ×%-కృత్రిమ మేధ) యొక్క ప్రాముఖ్యతపై అవగాహనను పెంచుతుంది కృత్రిమ మేధ సాంకేతికతలను సమర్థవంతంగా స్వీకరించడంలో ఆరోగ్య సంరక్షణ సంస్థలకు మద్దతిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండటానికి కట్టుబడి ఉంటుందని, ప్రజారోగ్యం పౌర సేవల్లో కృత్రిమ మేధస్సు ఏఐ యొక్క పరివర్తన పాత్రను ఆయన వివరించారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవస్థాపకుడు %డ% చైర్మన్ గోరుకంటి రవీందర్ రావు మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో సంక్లిష్టమైన వైద్య-ఆరోగ్య సంరక్షణ డేటాను విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి కృత్రిమ మేధ ఏఐ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రోగ నిర్ధారణ పరీక్షలలో అయితే ఈ "కృత్రిమ మేధ" విశ్లేషణలతో, అత్యాధునిక చికిత్సా పద్దతులతో డాక్టర్లు అద్భుతాలు సృష్టించగలరు. తద్వారా, రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ సదస్సులో డయాగ్నస్టిక్ ఇంటెలిజెన్స్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, %ూ×%-ఎనేబుల్డ్ పర్సనలైజ్డ్ ఆంకాలజీ, -డ్రివెన్ రోబోటిక్ ప్రెసిషన్ సర్జరీ, ఫార్మా హాస్పిటల్ ఆపరేషన్లలో ఇన్నోవేషన్,ఎథికల్ పబ్లిక్ హెల్త్ పాలసీ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు డాక్టర్. చినబాబు తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు కౌలె జగన్నాథం నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ దశ, దిశ నిర్దేశించిన గొప్ప వ్యక్తి కొత్తపల్లి జయశంకర్ 14వ ర్ధంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని జయశంకర్ సార్ విగ్రహానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు పట్నాల సావిత్రి, ఇతర నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కౌలె జగన్నాదం మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాదన కోసం పరితపించిన మహనీయుడు జయశ ంకర్ సార్ అని, రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేశారు.

# జయశంకర్ సార్‌కు లక్ష్మీప్రసన్న నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు సల్వాచారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ పాల్గొని జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కౌలె జగన్నాదం, పర్వతం శ్రీనివాస్, ఆందోజు శ్రీనివాస్, అద్దంకి కృష్ణమాచారి, ప్రవీన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా వేడుకల్లో ఫార్మసీ కళాశాల విద్యార్థులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు విద్యా సంస్థలు వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా సైదాబాద్ బొజ్జం నరసింహులు ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో విధ్యార్దులు యోగాసనాలు చేసి అబ్బుర పరిచారు. ఎంతో విశిష్టమైన యోగాకు నేడు ఆదరణ పెరుగుతుందని, సీనియర్ సిటిజన్స్, యువత, విధ్యార్దులు కూడా యోగాభ్యాసాలు చేస్తు తమ ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారని ఈ సందర్భంగా పలువురు విధ్యార్దులు, ఉపాధ్యాయులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో యోగా గురువును సత్కరించి స్మృతి చిహ్నంను అందజేసిన ట్రస్టీ మహేష్‌కుమార్ బంగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పురానాపూల్ ఖబూతర్‌ఖానాలోని శ్రీమహేశ్వరి విద్యాలయంలో శనివారం ఉదయం యోగా గురువు సీమా యాదవ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యోగా గురువు విద్యార్థిని,విద్యార్థులందరికి యోగాసనాలు చేయించారు. చివరగా మహేశ్వరి సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రమేష్‌కుమార్ బంగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,యోగా గురువు సీమా యాదవ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,చిహ్నం అందజేసి యోగా దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్యామ్ బంగ్,ప్రధానోపా. ద్యాయురాలు మౌనిక వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని దుష్ప్రచారం మానుకోవాలి

## కళ్ళు తెరిచి చూస్తే వాస్తవాలు కనిపిస్తాయి : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందంటూ కొందరు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. అలాంటి వారు ఒక్కసారి కళ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో "టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో 2025"ను ఆయన ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గంగ్ర సత్యనారాయణ రావు, క్రెడాయ్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రియల్ ఎస్టేట్ అండ్ ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు నమోదు అయ్యిందని తెలిపారు. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం రూ.80వేల కోట్లు సమకూర్చుతోందని, తెలంగాణ సర్వీసెస్ ఎకానమీలో ఈ రంగం వాటా 24.9 శాతం అని తెలిపారు.ప్రస్తుతం రెరా దగ్గర 9744 రియల్ ఎస్టేట్ (%=ఘ్రుశ్రీ వర్ఘ్వ%) ప్రాజెక్టులు రిజిస్టర్ అయ్యాయని, ఇవి గణాంకాలు కాదు.. మా హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి చెంప దెబ్బ అని వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక్క హైదరాబాద్ లోనే 5,900 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. మొత్తం రిజిస్ట్రేషన్లలో రూ.కోటి, అంత కంటే ఎక్కువ ధర గల ఇళ్ల వాటా 18 శాతంగా ఉందని తెలిపారు. ఈ తరహా ఇళ్ల కొనుగోలులో వార్షిక వృద్ధి రేటు 58 శాతంగా నమోదు అయ్యిందని నైట్ ఫ్రాంక్ నివేదిక వెల్లడించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని అన్నారు. తొలి దశలో 4.16 లక్షలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న నిర్మాణ రంగం అని, దాని అభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 'ఈ వేదిక ద్వారా బిల్డర్లు, కొనుగోలుదారులకు ఒక్కటి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రభుత్వం మీ వెంట ఉంది. నిర్మాణ రంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉంది. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ధైర్యంగా అడుగు ముందుకు వేయండి"అని కోరారు.

# స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు



కూకట్ పల్లి: ప్రతీ ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం కూకట్ పల్లి ఎన్ కే.ఎన్.ఆర్ గార్డెన్స్ కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పతాంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదపడుతుందన్నారు. యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని అన్నారు. యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు. అదేవిదంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే థిమ్ తో మోడీ నేతృత్వంలో కొనసాగుతుందని అన్నారు. శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్న మాధవరం కాంతారావుని సందర్భంగా ఈటెల అభినందిస్తూ స్వచ్ఛభారత్ అభియాన్ సంస్థ ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ , మేడ్చల్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కో కన్వీనర్ యంజాల పద్మయ్య, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, యోగా మాస్టర్ శివుడు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, బిజెపి, బిజెవైయం నాయకులు, స్వచ్ భారత్ అభియాన్ కమిటీ సభ్యులు మరియు పతాంజలి సంస్థ , మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ









హైదరాబాద్ మేజర్ న్యూస్: ఖానాపూర్, చంద్రధన, చుక్కాపూర్ మరియు రావిచేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 500 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలని నిర్మాణ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కోట్ల శశికాంత్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చామ్లా, శోభారాణి, బాలకోటి, సత్యనారాయణ పాల్గొని ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులకు మల్టీ నేషనల్ కంపెనీలు మరియు వాటికి సంబంధించిన ఉద్యోగ అవకాశాలపై అవగాహనతో పాటుగా ఏ విధమైన విద్యను అర్జించాలి అనే అంశాలపై అవగాహన పొందడం చాలా ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కోట్ల శశికాంత్ మాట్లాడుతూ 25-26 విద్యా సంవత్సరంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటల పోటీలను అనగా వ్యాసరచన, వకృత్వ పోటీలు, క్విజ్ కాంపిటేషన్ మరియు కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ యొక్క విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ యాదయ్య, అమర్నాథ్ రెడ్డి, పర్వతాలు, యంగలి శ్రీధర్, శివ సంతోజు, ఏలే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో యోగా దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హరిహర కళా భవన్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు,వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీధర్,డా. సాయిబాబా, డా. శ్రీకళ,జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు,,డా.సుకన్య,యోగా శిక్షకురాలు ,గణాంక అధికారి హోమర్,నరసింహ,డిప్యూటీ డెమో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలిద్దాం-డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగ నిర్మూలనకు పకడ్బందిగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనపై జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచనల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలోను ప్లాస్టిక్ రహితంగా,శుభ్రంగా,పచ్చదనంతో ఉండేలా చేయాలనే లక్ష్యంతో జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ,బల్దియా,జలమండలి,హార్టికల్చర్,హెచ్.ఎం.డి.ఏ., ట్రాఫిక్ పోలీసులు,రవాణా, ఏస్సీ,ఎస్టీ,బి.సి.,చీఫ్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు వివిధ అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆకర్షణీయమైన మొక్కల పెంపకం,గార్డెనింగ్,కార్పెట్లతో ప్రాంగణాన్ని ముస్తాబు చేయాలని,ప్రతి కార్యాలయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు పనులు చేపట్టేందుకు నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. కార్లాయంలో పార్కింగ్ విషయంలో అనుమతిలేని వాహనాలను రాకుండా చూడాలని,పార్కింగ్ విధానం అమలు చేయాలని, పనిచేయని సిసి కెమెరాలు ఉంటే సత్వరమే మరమ్మతు చేసి,కొత్త కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. డా. సురేందర్, బల్దియా డిఎం.సి. రజనీకాంత్‌రెడ్డి,డి.టి.డబ్ల్యు. కోటాజీ, ఆర్టీవో ఖైరతాబాద్ పురుషోత్తంరెడ్డి,హెచ్.ఎం.డి.ఏ. అర్బన్ ఫారెస్ట్ మేనేజర్ ప్రణీత్ కౌర్,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యోగా జీవితంలో భాగం కావాలి

### యోగా మాస్టర్ లక్ష్మణ్

### రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీ దూద్ బౌలిలోని భాగ్యలక్ష్మి ప్రఖండాలో శనివారంనాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు యోగ డే నిర్వహించారు. ఇందులో మాతృశక్తి అక్కలు, పిల్లలు పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ లక్ష్మణ్ మనిషి జీవితానికి యోగా ఎంతో అవసరమని ఆయన వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ లక్ష్మణ్ ను యోగా నిర్వాహకులు సన్మానించారు.

# సున్నం చెరువు అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సున్నం చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువులో చేస్తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్ సబంధిత అధికారులు హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, హైడ్రా, జిహెచ్ఎంసి, ఇంజనీరింగ్, ఇరిగేషన్ పలు అధికారులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు, పనిని వేగవంతం చేయాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారంతో అల్లాపూర్ డివిజన్‌లోని ప్రతి బస్తీ, కాలనీలో ఆధునిక వసతులతో కూడిన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. సున్నం చెరువు ఇలా సుందరంగా చేయడం చాలా హర్షదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, జావీదుద్దీన్, మొయిన్, జాహిద్ షరీఫ్ బాబా, కృష్ణారావు, మొయిజ్, కమల్, బొల్లు శ్రీనివాస్‌రావు, సంజీవరెడ్డి, జితేందర్, నిజాం, నూర్‌ఖాన్, రవీందర్ రెడ్డి, రోణంకి జగన్నాథం, రాము యాదవ్, రోశయ్య, శ్రీనివాస్ యాదవ్, జుబైర్, పార్వతమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారత మిషన్లు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నాయి



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు, జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. అమెరికా నుండి రష్యా, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జపాన్, ఖతార్, ఆస్ట్రేలియా మరియు ఆఫ్రికాలోని వివిధ నగరాల వరకు, వేలాది మంది సామూహిక యోగా సెషన్లలో పాల్గొన్నారు, ఈ పురాతన భారతీయ క్రమశిక్షణకు నివాళులర్పించారు. న్యూయార్క్ మరియు జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయాలలో కూడా ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించబడ్డాయి, భారతీయ సంతతికి చెందిన ప్రజలు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ మిషన్లు ప్రత్యేక యోగా సెషన్లను నిర్వహించాయి, ఇక్కడ వేలాది మంది యోగా నిపుణుల నుండి ప్రత్యేకమైన పద్ధతులను నేర్చుకున్నారు. న్యూయార్క్‌లోని ఐకానిక్ టైమ్స్ స్క్వేర్‌లో, వందలాది మంది గుమిగూడి యోగాను తమ దైనందిన జీవితంలో చేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో, ప్రఖ్యాత యోగా గురువు దీపక్ చోప్రా ధ్యాన సెషన్‌కు నాయకత్వం వహించారు, దీనిలో 1,200 మందికి పైగా పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి పి. హరీష్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇతివృత్తం "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" "వసుధైవ కుటుంబకం" – ప్రపంచం ఒకే కుటుంబం అనే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని అన్నారు. లండన్‌లో, రాజు చార్లెస్ నుండి ఒక ప్రత్యేక సందేశాన్ని చదివి వినిపించారు. చైనాలో, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం యోగా పోటీని నిర్వహించింది. దక్షిణ సూడాన్‌లోని జుబాలో భారత రాయబార కార్యాలయం నిర్వహించిన యోగా దినోత్సవ వేడుక ముఖ్యంగా స్ఫూర్తిదాయకంగా ఉంది, దీనికి భారత సమాజ సభ్యులు, దక్షిణ సూడాన్ పౌరులు మరియు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ప్రతిపాదించడం గమనించదగ్గ విషయం. ఈ ప్రతిపాదనను 193 దేశాల మద్దతుతో డిసెంబర్ 11, 2014న ఆమోదించారు. 2015 నుండి, ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా ఒక గొప్ప యోగా పండుగగా జరుపుకుంటున్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా, యోగా ప్రపంచ ఐక్యత, శాంతి మరియు ఆరోగ్య సందేశాన్ని ప్రపంచానికి అందించింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, ఇప్పుడు ప్రపంచం ఆదరిస్తున్న జీవన విధానం.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## -చిన్న పత్రికలను ఆదుకోవాలి -కమిషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



హైదరాబాద్,మేజర్ న్యూస్: : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక ను కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, పద్మనాభరావు తదితరులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రలో ప్రధానంగా చిన్న పత్రికల యజమానులు, సంపాదకులు, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య దృష్టికి తీసుకొచ్చారు. గత సంవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా ఆర్ ఎన్ ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



చార్మినార్, మేజర్ న్యూస్: బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు టీ.ఉమామహేందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. చార్మినార్ వద్ద జరిగిన ఈ వేడుకల్లో బీజేపీ హైదరాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, లాల్ సింగ్, గోషామహల్ కార్పొరేటర్ రంజీత్ సింగ్, నాయకులు కె.సురేందర్, నటరాజ్, శైలేందర్, ప్రక్ష్ గౌడ్, కునాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హాస్పిటల్ కి వెళు న్నాను అని చెప్పి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలుగులో వివరాల ప్రకారం... కోహెడ గ్రామానికి చెందిన బైండ్ల జ్యోతి ఈనెల 20వ తేదీన ఉదయం పని నిమిత్తం వెళ్లిన తన భర్తకు కాల్ చేసి తనకు మెడపై గాయమైందని వాళ్ళ అమ్మతో కలిసి హాస్పిటల్ కి వెళ్తున్నానని చెప్పింది. తర్వాత కొంతసేపటికి భర్త కృష్ణ జ్యోతి కి కాల్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఏ మేరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకై 317 జీవో విడుదలపై టీఎంటీయూ హర్షం

### మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 317 జీవో విడుదలపై హర్షం వ్యక్తం చేసిన టీఎంటీయూ నేతలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు – 2018 ప్రకారం క్యాడర్ విభజనపై 317 జీవోను ప్రభుత్వం విడుదల చేయడం పట్ల టీఎంటీయూ రాష్ట్ర అధ్యక్షులు రాజు జాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉపాధ్యాయుల న్యాయ హక్కులను సమర్థంగా రక్షిస్తుందన్నారు. ఈ సందర్భంగా టీఎంటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి శివకృష్ణ కలిసి ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ నిర్ణయానికి తోడ్పడిన ముఖ్యమంత్రి గారికి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారు వేంపల్లి నరేందర్ రెడ్డి, హరిత తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని నెలలుగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా ప్రాతినిధ్యం వహించిన తమ సంఘం విజయం సాధించినందుకు గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ జీవోతో వేలాది మంది ఉపాధ్యాయుల అనిశ్చితికి తెరపడిందన్నారు.




యూసుఫ్ గూడ ప్రభుత్వ పాఠశాల లో ఎన్సీసీ కేడర్ ఏ సర్టిఫికెట్ విద్యార్థులతో యోగ కార్యక్రమం లో పాల్గొన్న యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ జి. సంజయ్ గౌడ్. ఈ సందర్భంగా విద్యార్థులకు సంజయ్ గౌడ్ పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం: ఖాసిం






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారతదేశంలో కానీ, అంతర్జాతీయంగా కానీ ప్రజలందరికీ ఆరోగ్యాన్నిచ్చే దివ్యమైన ఔషధమే యోగా అని గుల్ మోహర్ పార్క్ కాలనీ అధ్యక్షుడు మీర్ ఖాసిం తెలిపారు. యెగా భావితరాలకు కూడా ఆశా దీపం, ఆదర్శమవుతుందని, లోక కల్యాణం అవుతుందని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాలనీలో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగా చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యోగాలో మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు భక్తి, ఆధ్యాత్మికత, ఉత్తమ లక్షణాలు, మంచి ప్రవర్తన, మంచి జీవన విధానం ఉంటాయని అన్నారు. గుల్మోహర్ పార్క్లో పతంజలి ఉచిత యోగా తరగతులను నిత్యం గత 7 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, పరిసర కాలనీ వాసులు వినియోగించుకుని జీరో మెడిసిన్ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని యోగా గురువు నూనె సురేందర్, గారెల వెంకటేష్ కోరారు.నిత్యం యోగా చేయడం వల్ల రోగ నిరోధక శక్తి, శారీరక దారుఢ్యం పెరుగుతాయని, జీవన విధానంలో మార్పు వస్తుందని నేతాజీనగర్ కాలనీ అధ్యక్షుడు, బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర చారి, రాజేందర్, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు బిల్డర్ వెంకన్న, రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, హరిఓం, యెగా గురువులు ఉదయ కుమారి, సాయి ప్రియ, సీనియర్ సభ్యులు గాయత్రి, రమ్య, విజయ, గణేష్, వర ప్రసాద్, 100 మంది అభ్యాసకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మరణించిన కుటుంబానికి 6 లక్షల చెక్కును అందజేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అగ్ని ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు రూ. 6 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును శనివారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. 16 ఏప్రిల్ 2023 న కుషాయిగూడ కట్టెల మండి లో అగ్నిప్రమాదం జరిగి సాయి నగర్ కాలనీలో పెద్ద ఎత్తున మంటలు ఎగసి పక్కనే నివాసం ఉంటున్న రేట్నేని నరేష్ తన భార్య రేట్నేని సుమ, కుమారుడు రేట్నేని జోషిత్ మరణించిన విషయం విదితమే. బాధిత కుటుంబానికి 6 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరైన నేపథ్యంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తన పుట్టిన రోజు సందర్భంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యుడు రేట్నేని చెన్నయ్యకు రూ. 6 లక్షల విలువ గల చెక్కును అందజేశారు.

# సైబరాబాద్ కమిషనరేట్ లో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

మాదాపూర్,మేజర్ న్యూస్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ది ఆర్ట్ అఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాలో పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన యోగాలో 350 మంది



పోలీసు సిబ్బంది హాజరయ్యారు. యోగా సెషన్లో శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యానం, వివిధ ఆసనాలు వేయించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ డా. గజరావు భూపాల్, %ఖూా%., మాట్లాడుతూ



%–% "ఈ సంవత్సరం 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే థీమ్తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, %ూణజ్మూ% షమీర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు శ్రీనివాసన్, వెంకట్, శ్వేత, శ్రవణ్, హెూంగార్డుల ఇన్ఛార్జ్ ఏసీపీ ఇంద్రవర్ధన్, సిఏఆర్ హెడ్క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లవకుమార్, నాగరాజు రెడ్డి, వీరలింగం, హిమాకర్, జంగయ్య, ప్రసాంత్ బాబు తదితర పోలీసులు పాల్గొన్నారు.

## ఎల్బి నగర్లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్లో రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉత్సవ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నా రోజు జీవన్, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు, శ్రీనివాసచారి ,నాగోజు రామాచారి, పెద్దపల్లి బ్రహ్మచారి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర చారి, ఉద్యమకారులు శ్యాం కుమార్ , వెంకటేష్ గౌడ్ ,లెంకోజు యాదగిరి, విశ్వనాథుల పుష్పగిరి,వివిధ సంఘాల పెద్దలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# మనిషి జీవనశైలిలో మార్పు యోగాతోనే సాధ్యం

## ఎస్కై డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): యోగ సాధన అనే విద్య ప్రాచీనకాలానికి చెందిందని, అప్పటి మునులు, యోగులు, ఋషులు తమ నిత్యజీవితంలో యోగాన్ని ఒక కర్తవ్యంగా అనుసరించడమే కాకుండా, మానవాళికి మార్గదర్శకంగా నిలిచారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కై), గచ్చిబౌలి డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు అన్నారు.దేశాలు వేరుగా ఉన్నా, భూమి ఒకటే. ప్రజలు వేరు అయినా ఆరోగ్యం మాత్రం అందరికీ అవసరమే" అనే భావనతో 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం " వన్ ఎర్త్ , వన్ హెల్త్ " అనే థీమ్తో నిర్వహించబడుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం కాలేజీలోని "ఓపెన్ టు స్కై" ఆడిటోరియంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సిబ్బందితో కలిసి యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యోగా అనేది శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించే అమూల్యమైన సాధన. ఇది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికీ వర్తించుతుంది. ధ్యానం, ప్రాణాయామం, హఠయోగ, కుండలిని, పవర్ యోగ వంటి అనేక పద్ధతులు యోగాలో భాగమే. ఇవన్నీ మనలో మానసిక ఒత్తిడిని తగ్గించి, శరీరాన్ని శక్తివంతంగా మార్చే శక్తి కలిగిస్తాయి. యోగ సాధన వల్ల ఆయుష్షు కూడా పెరుగుతుంది," అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా బోధకురాలు శ్రీమతి కామేశ్వరి యోగా అభ్యాసాన్ని కలేజ్ సిబ్బందికి నేర్పించారు. ఆమె మాట్లాడుతూ. ..యోగం వల్ల మనిషిలో శారీరక, మానసిక జీవనశైలిలో?వ0గా మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో, ఉద్యోగంలో, అనారోగ్యంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, ఆందోళనలు, సవాళ్ళకు యోగమే ఉత్తమ పరిష్కారం. యోగా మనకు లభించిన అతి గొప్ప వరం. శ్వాసపై ధ్యాస పెట్టినపుడే మన ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రతిరోజూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తొలగిపోతాయి," అని అన్నారు.

**కాలేజ్ చీఫ్ శ్రీ ఎస్. లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ...** ఆనందమైన, స్థిరమైన జీవితానికి యోగానే ఉత్తమ మార్గం," అన్నారు.

డిప్యూటీ చీఫ్ డా. పి. రాజా రావు మాట్లాడుతూ... యోగ సాధన మనిషిలో శాంతిని, క్రమశిక్షణను ఏర్పరుస్తుంది," అన్నారు.ఈ యోగా కార్యక్రమంలో కాలేజ్ సిబ్బంది తో పాటు శ్రీ జి. నరేష్, రఘువీర రెడ్డి, నాగమల్లేశ్వర్ రావు, పలు విభాగాల ప్రాదేశికాధిపతులు ,అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగా భారతీయ వారసత్వ సంపద : చలసాని భారతి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : యోగా భారతీయ వారసత్వ సంపదని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగస్వామ్యం చేయాలని చలసాని భారతి పేర్కొన్నారు. శనివారం ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం రెడ్ ఎక్స్ప్రెస్ హైజీన్, రెడ్డీస్ అవెన్యూ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిజాంపేటలోని రెడ్డి అవెన్యూలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి మంచి వ్యయామమే కాకుండా రోజు ప్రారంభానికి మంచి శక్తిని కూడా ఇస్తుందన్నారు. నేటి జీవనశైలిలో పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలంటే యోగా చాలా ముఖ్యమన్నారు. మనమందరం ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు యోగా సాధన చేయాలని ఆమె కొరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కె.యం. ప్రతాప్ జన్మదిన వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల మధ్య శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నందానగర్, అయోధ్య నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, సిపిఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కె.యం. ప్రతాప్ కే దక్కుతుందన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సహాయ సహకారాలను అందించాలని భగవంతుని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాభక్ష, ముహమ్మద్ సిరాజ్, షేక్ బాబు మియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మహమ్మద్ పాషా, గరిగే రమేష్ ముదిరాజ్,నక్క ప్రకాష్, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, మహమ్మద్ రషీద్, మాద రమేష్, బిజిలి శంకర్, తెలంగాణ గౌస్ భాయ్, బాలరాజ్ చారి, పురుషోత్తం చారి, అచ్చిబాబు, శరభయ్య, రామ్ పాల్, సంజీవ్, సురేష్, బుచ్చిరెడ్డి, వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బూడిద రఘురాములు గౌడ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి రాజు, ఓం ప్రకాష్, మహమ్మద్ షాకీర్, మొయిన్, దాస్, ఉల్లి వెంకటేష్, జిట్టా రామేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్, సామల రాఘవరెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, ఊరడి మల్లికార్జున్, పోతురాజ్ మహేందర్ కుమార్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మాలగొని వెంకటేష్ గౌడ్, వహీద్, విజయ్ సింగ్, సలీం,ధనరాజ్, వడ్ల లక్ష్మణ్, పాస్టర్ స్మిత్ బాబు, విజయ్ కుమార్ జోషి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎంజాయ్ గార్డెన్స్ నందు శివశక్తి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాల ద్వారా శారీరక ఉల్లాసంతో పాటు మనసు, ఆలోచన విధానం దృఢంగా మారుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ దైనందిక జీవనంలో యోగాను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి యోగా కేంద్రం ఆచార్యులు మల్లేష్, పూర్ణ, విజయ్, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, హేమలత సురేష్ రెడ్డి, మహమ్మద్ రషీదా రఫీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...




# అధికారుల పర్యవేక్షణలో సిసి రోడ్ నిర్మాణ పనులు: కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ చంపపేట్ కుమ్మరి బస్తి లో జిహెచ్ఎంసి నుండి మంజూరైన 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, అధికారులతో మరియు బస్తి వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కొరకు కాలనీ నందు ర్యాంపులు మరియు మెట్లు తొలగించి, రోడ్ అడ్డంగా ఉన్న కరెంట్ పోల్స్ తొలగించాలని ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలిపారు .రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ రోడ్డు వెయ్యాలని కాంట్రాక్టర్ ని అధికారులను కోరారు రోడ్ల నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు .వీలైనంత త్వరగా అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏ.ఈ. గోపాలకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రాములు, ఎలక్ట్రిసిటీ ఏ.ఈ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు రాజేష్, అనిల్, పాశం శ్రీశైలం, కళ్యాణ్, భరత్ దితరులు పాల్గొన్నారు.

# మిమిక్రీ కళలో కళాకారులుగా తీర్చిదిద్దిన విఖ్యాత మిమిక్రీ మాస్ట్రో డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్

రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 21: ఎందరినో తన శిక్షణలో మిమిక్రీ కళలో కళాకారులుగా తీర్చిదిద్దిన విఖ్యాత మిమిక్రీ మాస్ట్రో డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ వర్ధంతి ఢిల్లీ లోని ఎపి భవన్ లో ఆదిలీల ఫౌండేషన్, మిమిక్రీ కళాకారుల సంక్షేమ సంఘం నిర్వాహణలో ఏపి భవన్ సహకారంతో నిర్వహించారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన స్థానిక మిమిక్రీ కళా కారులు వివిధ గళాలను అనుకరిస్తూ తమ ప్రతిభ ప్రదర్శించి ప్రేక్షకులను ఆశ్చర్య ఆనంద భరీతులను చేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు జివిఎన్ రాజు వివరాలు విలేకరులకు తెలిపారు ఢిల్లీ ప్రదర్శనలో పేరడీ గురుస్వామి మల్లం రమేష్, భవిరి రవి, అంజన్ కుమార్ వంటి ప్రముఖ కళాకారులతో పాటు వర్ధమాన కళా కారులు మెగ్య తేజావత్ రమేష్ రెహమాన్ తదితరులు మిమిక్రీ గలార్చనతో వేణు మాధవ్ కు నివాళి అర్పించారు. ఆదిలీల ఫౌండేషన్ ఆదినారాయణ కార్యక్రమాన్ని సమన్వయ పరచగా ఎపి భవన్ ప్రత్యేక అధికారి అర్జా శ్రీకాంత్ సహకారం అందించారు. ఢిల్లీకి చెందిన ప్రముఖులు తేజ్ పాల్ సింగ్ సహరావత్ వేణు మాధవ్ సతీమణి శోభా వేణు మాధవ్ తదితరుఎందరో తన శిక్షణ లో మిమిక్రీ కళలో




కళాకారులుగా తీర్చిదిద్దిన విఖ్యాత మిమిక్రీ మాస్ట్రో డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ వర్ధంతి ఢిల్లీ లోని ఎ పి భవన్ లో ఆదిలీల ఫౌండేషన్ మిమిక్రీ కళాకారుల సంక్షేమ సంఘం నిర్వాహణలో ఏ. పి భవన్ సహకారంతో నిర్వహించారు హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల కు చెందిన స్థానిక మిమిక్రీ కళా కారులు వివిధ గళాలను అనుకరిస్తూ తమ ప్రతిభ ప్రదర్శించి ప్రేక్షకులను ఆశ్చర్య ఆనంద భరీతులను చేశారు సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి వి ఎన్ రాజు కార్యక్రమ వివరాలు విలేకరులకు తెలిపారు ఢిల్లీ ప్రదర్శనలో పేరడీ గురుస్వామి మల్లం రమేష్ భవిరి రవి అంజన్ కుమార్ వంటి ప్రముఖ కళా కారుల్తో పాటు వర్ధమాన కళా కారులు మెగ్య తేజావత్ రమేష్ రెహమాన్ తదితరులు మిమిక్రీ గలార్చన తో వేణు మాధవ్ కు నివాళి అర్పించారు ఆదిలీల ఫౌండేషన్ ఆదినారాయణ కార్యక్రమాన్ని సమన్వయ పరచగా ఎ పి భవన్ ప్రత్యేక అధికారి అర్జా శ్రీకాంత్ సహకారం అందించారు ఢిల్లీ కి చెందిన ప్రముఖులు తేజ్ పాల్ సింగ్ సహరావత్ వేణు మాధవ్ సతీమణి శోభా వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## అశ్విత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో

# యోగ డే - విశేష స్పందన



కూకట్ పల్లి మేజర్ న్యూస్: యోగా దినోత్సవ సందర్భంగా మహీంద్రా అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ డే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అశ్విత సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల పాపారావు కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగ గురువు (ఏవీ శేషగిరి రావు సీనియర్ సిటిజన సిటిజన్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు) వివిధ యోగాసనాలు వేశారు. మహీంద్రా అశ్విత అపార్ట్మెంట్ లో నివాసం ఉండే మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్స్ లచే యోగాసనాలు వేయించి యోగా గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్విత సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మధుసూదన్, అగర్వాల్, కమిటీ మెంబర్లు ప్రవీణ్, మాధవి తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం ప్రవీణ్ వందన సమర్పణ తో ముగిసింది.

# ఘనంగా దివ్య జ్యోతి హై స్కూల్లో యోగా దినోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నారాయణ గూడలోని దివ్యజ్యోతి హైస్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నందర్భంగా యోగా టీచర్ గీత ఆధ్వర్యంలో జరిగిన రెండు గంటల యోగా సెషన్ లో ఒకటి నుంచి పదోతరగతులకు చెందిన 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ జె. మమతారెడ్డి యోగా ప్రాధాన్యం గురించి వివరించారు. 'యోగా ననాతన (శాశ్వతమైన), పురాతన్ (పురాతన), నిట్-నూతన్ (ఎప్పుడూ కొత్తది) అంటూ వర్ణించారు. యోగాతో శరీరం ఫిట్ నెస్ తోపాటు మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని, దీంతో మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రాచీన జ్ఞానాన్ని ప్రతి ఇంటికి వ్యాప్తి చేస్తానని ప్రతిజ్ఞ చేయాలని ఆమె నూచించారు. అనంతరం యోగాసనాల్లో పాల్గొన్న విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సత్కరించి, అభినందించింది. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేల్కోటే పార్కులో అంతర్జాతీయ యోగా డే



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం ను హిమాయత్ నగర్ లోని మల్కోటి పార్కులో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ భారతీయ లోక్ సంస్థ యోగా క్లబ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యోగాను యోగా దినోత్సవం రోజునే కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి తమ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగ మ్యాట్స్ అందజేశారు. అనంతరం శ్రీ సంకేశ్వర్ భక్తి అవాంసేవ మండల్, హైదర్గూడా వారి ఆధ్వర్యంలో పార్కులోని వాకర్స్ కు స్వచ్ఛంగా తీసిన చెరుకు రసాన్ని అందింజేశారు. ఈ కార్యక్రమంలో మేలకుటి పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూషణ్ రావు గారు, రాజీవ్ సమ్ధాన్య, మహేందర్ కాంటాక్ట్, మహావీర్ మునోత్, పంకజ్ ఉస్వాల్, ప్రదీప్, చేతన్ ముత్తా, ఐరన్ షాప్, సురేందర్, పీయూష్ కొఠారి, ప్రియరాజస్వాల్, అక్షర్ జస్వాల్, మహేష్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముదుమల్ మెగలిథిక్ మెనహైర్ సైట్



హైదరాబాద్, మేజర్ న్యూస్: నారాయణపేట జిల్లా ముదుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ స్థలంలో కొనసాగుతున్న పరిశోధనలో భాగంగా, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ తెలంగాణ ప్రభుత్వం వారి హేరిటేజ్ విభాగం సంయుక్తంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాస్త్ర విభాగం విద్యార్థులు మరియు అధ్యాపకులను ఈరోజు సందర్శనకు ఆహ్వానించారు. ఈ సందర్శన లక్ష్యం, దక్షిణ భారతదేశపు ఆదిమ మానవుల జీవనశైలి మరియు అంత్యక్రియల ఆచారాలపై లోతైన అవగాహన కల్పించడం. విద్యార్థులకు, భౌతిక సంస్కృతి, సమాధి రకాలూ, మరియు స్థల నిర్మాణ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించే అరుదైన అవకాశం కల్పించడం %-% ఇవి తరగతి గదిలో మాత్రమే నేర్చుకోలేని విలువైన అనుభవాలు.

2025 జూన్ 20 మరియు 21 తేదీలలో, ముదుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ ప్రాంగణాన్ని పలువురు నిపుణులు సందర్శించారు. ఈ బృందంలో ఇంజినియర్ వేదకుమార్ మణికొండ, చైర్మన్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, హైదరాబాదుబీ ప్రొఫెసర్ కె.పి.రావు, మెగలిథిక్ నిపుణులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయంబీ ప్రొఫెసర్ జయశ్రీ, పురావస్తు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయంబీ శ్యామ్ సుందర్, స్థపతి, బుద్ధవనంబీ ఆర్కిటెక్ట్ రామరాజ్ మరియు శ్రీ టి. నాగేశ్, తెలంగాణ ప్రభుత్వ హేరిటేజ్ శాఖ ప్రతినిధి, మహబూబ్‌నగర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమ్మర్ సోలిస్టిస్ మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ , ముదుమల్ గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు మరియు అధ్యాపకులను ముదుమల్ ప్రాచీన స్థలంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది.ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రాచీన , వారసత్వ ఆధారిత విద్యా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించింది. ఇది వారి సాంస్కృతిక అవగాహన మరియు విద్యా విజ్ఞానాన్ని సమృద్ధిగా అభివృద్ధి చేసింది. పాల్గొన్నవారు ఈ విజ్ఞానాన్ని , అనుభూతిని అందించిన డెక్కన్ ట్రస్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నిజాముద్దీన్ (హెడ్‌మాస్టర్), జనార్ధన్ రెడ్డి, మీనాకుమారి, కుమురయ్య, మరియు శ్రీనివాసులు లాంటి ముదుమల్ అధ్యాపకులు పాల్గొన్నారు. డా. ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫినోమ్ యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ హెచ్ఆర్ టెక్నాలజీ కంపెనీ లిఫినోమ్‌లి దేశవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో %-% లివిశాఖపట్నం, హైదరాబాద్ (హైటెక్ సిటీలోనీ), బెంగళూరులో %-% 1100 మందికి పైగా ఉద్యోగులతో యోగా, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించింది.

ఈ కార్యక్రమం ద్వారా ఫినోమ్ ఉద్యోగుల ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చూపించింది.

ఫినోమ్ మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య బాయిరెడ్డి నేతృత్వంలో, సంస్థలో మానసిక ఆరోగ్యాన్ని ముఖ్యంగా పరిగణిస్తున్నారు. కొత్తగా జాయిన్ అయ్యే ప్రతి ఉద్యోగి మొదటి రోజే ధ్యానం చేసి ఆ తర్వాత పనిలో చేరతారు.

ఈ సందర్భంగా లిఫినోమ్ హెచ్ఆర్ %ఒ% టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండిలి మాట్లాడుతూ,…“ఈ వేగమైన టెక్ ప్రపంచంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం చాలా అవసరం. మంచి పని చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. అందుకే యోగా, ధ్యానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం,” అని తెలిపారు.ఒత్తిడితో కూడిన కార్పొరేట్ ప్రపంచంలో, ఫినోమ్ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యాన్ని ముఖ్యం చేస్తూ, మంచి వాతావరణాన్ని కల్పిస్తోంది. టెక్నాలజీతోపాటు శాంతిని కూడా సమతూకంగా కొనసాగిస్తూ, సంస్థ వేగంగా ఎదుగుతున్నా, లోపలి సంతోషాన్ని కూడా సమానంగా ప్రోత్సహిస్తోంది.

# ఘనంగా... మండలి రాధాకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు మండలి రాధాకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీలు నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయకు లు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మండలి రాధాకృష్ణ యాదవ్ నివాసానికి వచ్చి పూల బొకే, శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, జై శ్రీరాంకిరణ్, టీడీపీ సీనియర్ నేత వగ్గు చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు





రాంరెడ్డి, చిన్నా యాదవ్, వివిధ కాలనీల ప్రతినిధులు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి :డాక్టర్ పిడమర్తి రవి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలైన సందర్భంగా విజయోత్సవ సంబరాల్లో భాగంగా శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ యూసుఫ్ గూడా డివిజన్ నాయకులు జొల్లు ఆనంద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగాన్ని నిర్వహించడం జరిగింది. విజయోత్సవ సంబరాల్లో భాగంగా మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న మాదిగ జేఏసీ ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పదోన్నతుల్లో ఎస్సీఓ కి అమలు చేశారని అదేవిధంగా రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అదేవిధంగా విద్య ఉద్యోగ రంగాలలో ఎస్సి వర్గీకరణ వెంటనే అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి రిజర్వేషన్లు 15 శాతం ఉండగా ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ అమలైన సందర్భంగా మాదిగలకు 9.75% రిజర్వేషన్ ఉద్యోగ పదోన్నతుల్లో కల్పించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 ఏళ్ల మాదిగ సమస్యకు పరిష్కారం చూపి ఎస్సి వర్గీకరణ ఫలాలను అట్టడుగు వర్గాలకు అందించడంలో విజయవంతం అవుతారని అలాంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ సమాజం ఎల్లవేళలా రుణపడి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో వర్గీకరణ అమలుపరిచేందుకు ఎక్కువ శ్రద్ధ తీసుకొని వర్గీకరణ ప్రక్రియను త్వరతగతిగా పూర్తి చేసినందుకు మాదిగ సమాజం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎప్పటికీ మర్చిపోదు అని అన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు హైదరాబాద్ పట్టణంలో బస్తీ బస్తీనా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే టైగర్ ఆనంద్ అనిల్, ప్రభాకర్, జగ్గు, శ్రీను,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశం, తెలంగాణ దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మెరా స్టాలిన్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, వరలక్ష్మి, పల్లవి,కవాడిగూడ శేఖర్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జోగు గణేష్, బుల్లెద్దుల శ్రీనివాస్,కన్వీనర్ మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిలంద్ ప్రకాశన్ అధినేత శృతి కాంత్ భారతికి సత్కారం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచార సభ హైదరాబాద్ విశేష అధికారి, మిలంద్ ప్రకాశన్ అధినేత శృతికాంత్ భారతి కేంద్ర బొగ్గుగనుల మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడిగా జరిగిన ఎంపికను భారత ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ( హైదరాబాద్) జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈసందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ శృతికాంత్ భారతిని భారత ప్రభుత్వం బొగ్గుగనుల మంత్రిత్వ శాఖహిందీ సలహాదారుడిగా నియమించడం హిందీ ప్రచారసభ హైదరాబాద్ కు దక్కిన అరుదైన గౌరవమన్నారు.కమిటీలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా, సహాయమంత్రి సతీష్ చంద్రా దుబే ఉపాధ్యక్షుడిగా, నలుగురు ఎమ్.పి.లు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, డైరక్టర్లు సభ్యులుగా ఉంటారన్నారు. శృతికాంత్.భారతి తన జీవితకాలమంతా హిందీ భాషా ప్రచారంతో పాటు అనేక హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములునిర్వహించారని కొనియాడారు. మిలంద్ ప్రకాశన్ ను స్థాపించి వందల హిందీ పుస్తకాలను ప్రచురించారని పేర్కొన్నారు. శృతికాంత్ భారతి మాట్లాడుతూ.. తన మీద నమ్మకం వుంచి హిందీ సలహాదారుడిగా నియమించిన కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, సహాయమంత్రి సతీష్ చంద్ర దుబే, కేంద్ర ప్రభుత్వ అధికారులకు, హిందీ ప్రచారసభ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, అధ్యక్షుడు ప్రొ. చంద్రదేవ్ కావ్డే, మిగతా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. హిందీ భాషకు సంబంధించిన సలహాలు సూచనలతో పాటు బొగ్గుగనుల మంత్రిత్వ శాఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆఫీసు సెక్రటరీ కె. వెంకటేశ్వర్, రిజిస్ట్రార్ నామ్ దేవ్ వాగ్మాడె, ఉద్యోగుల సంఘం సెక్రటరీ శివలింగం గౌడ్, మాయపాండే తదితరులు పాల్గొన్నారు.



# ప్రాపర్టీ షోలో రాధేయ్ గ్రూప్ స్టాల్‌ను ప్రత్యేకంగా చేసిన ఏఐ అనుభవం

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రాపర్టీ షోలో రాధేయ్ గ్రూప్ స్టాల్ అత్యద్భుతమైన ఆకర్షణగా నిలిచింది. ఇందులో ఏర్పాటు చేసిన అధునాతన ఏఐ రోబో సందర్శకులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది.ఈ సృజనాత్మక ఆవిష్కరణతో రాధేయ్ స్టాల్ వద్ద సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రోబోతో మానవీయమైన సమాధానాల అనుభవాన్ని పొందడానికి చాలా మంది క్యూరియస్గా వచ్చారు.

ఈ స్టాల్, వినూత్నతను వినియోగదారుల అనుభవంతో మిళితం చేసి, ప్రతి ఒక్కరిపై ప్రత్యేకమైన ముద్ర వేసింది.

సాంకేతికతతో ముందంజలో ఉన్న రాధేయ్ గ్రూప్, కేవలం ఇళ్లు నిర్మించడంలో మాత్రమే కాదు, కొనుగోలుదారులతో అనుసంధానంలోనూ తన విశిష్టతను చూపించింది.

# వెంకటేశ్వర నగర్ ల.. 'ట్వింకిల్ టాట్స్' స్కూల్ ప్రారంభం

## హాజరైన ప్రముఖ టీవీ యాంకర్ సుమ







స్కూలు యజమాన్యం కల్నల్ సుందరేషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో శుక్రవారం మలయాళీలకు చెందిన కైరాలీ గ్రూప్ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతనం గా ఏర్పాటు చేసిన 'ట్వింకిల్ టాట్స్' నర్సరీ %డ% ప్రీ నర్సరీ స్కూల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ టీవీ యాంకర్ సుమ, మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... పిల్లలకు చిన్న నాటి నుంచి ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన చదువు నేర్పాలని సూచించారు. విలువలను చిన్నప్పటినుంచే నేర్పాలని విలువలతో కూడిన విద్య నేర్చుకు న్న పిల్లలు, ఎప్పటికీ తప్పు చేయరని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో

# ఖైరతాబాద్‌లో శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం

## -500 మంది విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్‌లోని మూడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు మరియు స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. 23వ సంవత్సరం సేవా కార్యక్రమంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులు లబ్ధి పొందారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎం.మహేష్ యాదవ్ మాట్లాడుతూ, "ఇప్పటి రోజుల్లో తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీరించలేని పరిస్థితుల్లో, భగవంతుని కృపతో పేద విద్యార్థులకు చిన్న సహాయం చేయగలిగే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు . తన వార్షిక ఆదాయంలో ఒక నెల ఆదాయాన్ని ఈ తరహా సేవా కార్యక్రమాలకు వినియోగించాలనే సంకల్పంతో తను ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ట్రస్ట్ ప్రతి ఏడాది స్కూల్ ఓపెనింగ్ సమయంలో విద్యార్థులకు బుక్స్, బ్యాగులు, వేసవిలో తాగునీటి పంపిణీ, చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడమే కాకుండా, పేద కుటుంబాలలో మరణాల సమయంలో అంత్యక్రియల కోసం రూ.3000 నుండి రూ.5000 వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, "23 ఏళ్లుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం. సమాజానికి ఇవి ఎంతో అవసరమైనవి. ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరుతున్నానీ అన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కూడా మహేష్ యాదవ్ సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్, మహేందర్ బాబు, సుధాకర్ యాదవ్, పృథ్వీరాజ్, కె.రాజు, ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు కె.కుమార్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.మల్లికార్జున యాదవ్, గంగాధర్ యాదవ్, చందు, విశాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 జరుపుకున్న దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియంలో ఈరోజు అనగా జూన్ 21 2025న నిర్వహించింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ సిద్ధార్థ కటి , ప్రధాన కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, అధికారులు , సిబ్బంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది మరియు స్కౌట్స్ %డ% గైడ్ స్ వాలంటీర్లు కూడా పెద్ద సంఖ్యలో ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. జోన్‌లోని ఇతర సిబ్బంది మరియు అధికారులు పాల్గొనడానికి వీలుగా ప్రోగ్రామ్ యొక్క ప్రత్యక్ష ప్రసారం దక్షిణ మధ్య రైల్వే సోషల్ మాధ్యమం ద్వారా కూడా ప్రసారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు మాట్లాడుతూ హోయోగా అనేది ఒక జీవన విధానమని , ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి మరియు అంతర్గత శాంతిని పొందడానికి క్రమం తప్పకుండా సాధన చేయాలని అన్నారు. ఒత్తిడి లేని జీవితాన్ని గడపడంపై తన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నందుకు, నేటి యోగా సెషన్‌ను నిర్వహించినందుకు ప్రఖ్యాత యోగా గురువు శ్రీ మురారి మోహన్‌ను ఆయన అభినందించారు.శ్రీ మురారి మోహన్ గారు ప్రముఖ యోగా టీచర్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సొసైటీ రాష్ట్ర సమన్వయ కర్త హైదరాబాద్. వీరు ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం మరియు సంకల్పం మొదలైన వాటితో కూడిన సెషన్‌ను నిర్వహించారు. శ్రీ మురారి మోహన్ గారు యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలను పంచుకున్నారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనస్సు, శరీరం మరియు ఆత్మ యొక్క పూర్తి సామరస్యానికి ఒక మార్గమని ఆయన పేర్కొన్నారు. శారీరక మరియు మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సిబ్బంది సభ్యులు క్రమం తప్పకుండా యోగాప్రక్రియను సాధన చేయాలని ఆయన ప్రోత్సహించారు.అంతకుముందు, జనరల్ మేనేజర్ మరియు ఇతరులు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం -2025 ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఇతర ప్రముఖులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా ఔత్సాహికులను ఉద్దేశించి ప్రసంగించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025: 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం అంశం "ఒకే పుడమి , ఒకే ఆరోగ్యం కోసం యోగా ". ఈ అంశం వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం యొక్క పరస్పర సంబంధాన్ని నొక్కి చెబుతుంది. ఇది భారతదేశం యొక్క %+%20 అధ్యక్షత దార్శనికత "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" కు అనుగుణంగా ఉంటుంది. యోగాలో ధ్యానం మరియు శ్వాసక్రియలను చేర్చడం వల్ల వ్యక్తి మానసిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. "క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల మానసిక స్పష్టత మరియు ప్రశాంతత ఏర్పడుతుందిబీ శరీర అవగాహన పెరుగుతుందిబీ దీర్ఘకాలిక ఒత్తిడి నమూనాలను తగ్గిస్తుందిబీ మనస్సును సడలిస్తుందిబీ దృష్టిని కేంద్రీకరిస్తుందిబీ మరియు ఏకాగ్రతను పదునుపెడుతుంది,

# రీజెన్సీ కాలేజీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : ఖైరతాబాద్‌లోని రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ %డ% హొటల్ మేనేజ్‌మెంట్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంతో ఉత్సాహంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఆద్‌లైఫ్ హొలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్‌కు చెందిన యోగాచార్యుడు శివప్రసాద్ మార్గదర్శనంలో వంద మందికి పైగా ఫైనల్ ఇయర్ విద్యార్థులు, అధ్యాపకులు వృక్షాసన, భుజంగాసన, శవాసన లాంటి పలు ఆసనాలను ప్రదర్శించారు. 'ఒక భూమి %-% ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే ఈ ఏడాది గ్లోబల్ థీమ్‌కు అనుగుణంగా యోగా మార్చ్, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడంతో పాటు చైతన్యవంతమైన నడక విద్యార్థుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. హొలిస్టిక్ లివింగ్ పై శివప్రసాద్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రాజు ఆసక్తికరమైన సెషన్ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, అతిథులకు ఆయుర్వేద సాత్విక అల్పాహార విందు అందించారు. ఇందులో కట్టు పొంగల్, రాగి ఇడ్లీ, ప్రోబయాటిక్ పెరుగు అన్నం, హెర్బల్ టీ, పసుపు పాలు లాంటి ఆరోగ్యకరమైన వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెఫ్ పీ. రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, జీవనశైలి అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను జీవితానికి సిద్ధం చేస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న హాస్పిటాలిటీ రంగాన్ని దృష్టిలో ఉంచుకుని, రీజెన్సీ కాలేజీ నాణ్యత, వైవిధ్యం, అంతర్జాతీయ ప్లేస్‌మెంట్లతో విద్యార్థులకు విశ్వసనీయత కలిగిన అగ్రశ్రేణి విద్యా సంస్థగా ఎదుగుతోంది.

# ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా, అత్యంత విజయవంతంగా వారం రోజుల పాటు జరుపుకుంది. 3000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక సమాజాన్ని ఒకచోట చేర్చి, శ్రేయస్సు, మైండ్, వీల్నెస్ యొక్క శక్తివంతమైన ప్రదర్శనను అందించింది. "ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే థీమ్ ను స్వీకరించి, నేటి వేగవంతమైన ప్రపంచంలో శారీరక శక్తి, మానసిక స్పష్టత మరియు అంతర్గత శాంతిని పెంపొందించడంలో యోగా యొక్క లోతైన సామర్థ్యాన్ని ఈ కార్యక్రమం ప్రదర్శించింది. ఈ వారం జూన్ 19న ప్రారంభమైంది. 3, 4, 5 తరగతుల చిన్న విద్యార్థులు ప్రాథమిక ఆసనాలు, శ్వాస వ్యాయామాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది జూన్ 20న పెద్ద విద్యార్థులకు, ఇషా ఫౌండేషన్తో కలిసి 9వ తరగతికి ప్రత్యేక "విజయం కోసం యోగా" సెషన్కు వేదికగా నిలిచింది. ఇది మెరుగైన ఏకాగ్రత మరియు ప్రశాంతత కోసం మనస్సు శక్తి మరియు ధ్యానంపై దృష్టి సారించింది. జూన్ 21న, అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు, ఒక ప్రత్యేకమైన సామాజిక-సమ్మిళిత కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. తెల్లవారుజామున, పక్షుల కిలకిలరావాలు మరియు ప్రశాంతమైన సంగీతం నిజంగా ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించిన ప్రశాంతమైన క్యాంపస్లో తల్లిదండ్రులు మరియు పరిసర నివాసితులు సమావేశమయ్యారు. మా పాఠశాల శారీరక విద్యా విభాగానికి చెందిన ధృవీకరించబడిన యోగా బోధకులు, శ్రీ రంజిత్ మరియు శ్రీమతి సాత్విక మార్గదర్శకత్వంలో పాల్గొనేవారు మనస్సు, శరీరం మరియు ఆత్మకు లోతైన ప్రశాంతతను అనుభవించారు. హాజరైనవారు అద్భుతమైన సమీక్షలను అందించారు. సమాజ బంధాలను బలోపేతం చేసి, సామూహిక శ్రేయస్సును ప్రోత్సహించిన ఇటువంటి సమ్మిళిత కార్యక్రమాలను నిర్వహించినందుకు యాజమాన్యం యొక్క దార్శనికతకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్, ప్రార్థన మాణికొండ, కరస్పాండెంట్, ప్రభాకర్, డీన్, రమణజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్, శ్రీమతి రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్, ఫాతిమా ఖాజీమ్, చురుకుగా పాల్గొన్నారు, యోగా దైనందిన జీవితానికి బలం, శాంతి సమతుల్యతను తెచ్చే ఒక బహుమతి అని నొక్కి చెప్పారు. స్వచ్ఛంద సేవకులు అర్చన,, ఇషా ఫౌండేషన్కు వారి విలువైన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసింది. యోగ పట్ల ఈ వారం రోజుల అంకితభావం, ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ తన విద్యార్థులు మరియు సమాజానికి ఆరోగ్యకరమైన, మరింత సామరస్యపూర్వక భవిష్యత్తు కోసం శాశ్వతమైన అభ్యాసాలను పెంపొందించడానికి మరియు అందించడానికి తన లోతైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.